సంపుటి 1, సంచిక 14

న్యూ ఇండియా సమాచార్

జనవరి 16-31, 2021
ఉచిత పంపిణీ కోసం

మహిళలకు సాధికారత

నవ భారతంలో మహిళలు సురక్షితంగా, శక్తివంతంగా ఆత్మ విశ్వాసంతో ఉంటారు

సూర్యుడు ఇప్పుడేగా ఉదయించాడు...

ఆకాశంలో దట్టమైన మేఘాలను
చీల్చుకుంటూ
వెలుగు రావాలని సంకల్పిద్దాం
సూర్యుడు ఇప్పుడేగా ఉదయించాడు...

దృఢ నిశ్చయంతో అడుగు ముందుకు వేస్తూ
అన్ని అవరోధాలను దాటుకుంటూ
చిమ్మ చీకట్లను తొలగించడానికి
సూర్యుడు ఇప్పుడేగా ఉదయించాడు...

వికాసమనే దీపాన్ని తీసుకొని
విశ్వాసమనే దీపకాంతిలో
స్వప్నాలు సాకారం చేయడానికి
సూర్యుడు ఇప్పుడేగా ఉదయించాడు...

నీ, నా, అన్న భేధం లేదు
నీదీ కాదు, నాదీ కాదు
అందరి తేజస్సూ, తానే అయి
సూర్యుడు ఇప్పుడేగా ఉదయించాడు...

అగ్ని వలె ప్రజ్వలిస్తూ,
ప్రకాశవంతమైన వెలుగును వ్యాపింపజేస్తూ,
నడుస్తూ, నడిపిస్తూ....

సూర్యుడు ఇప్పుడేగా ఉదయించింది...
సూర్యుడు ఇప్పుడేగా ఉదయించింది...
సూర్యుడు ఇప్పుడేగా ఉదయించింది...

2021 సంవత్సరం ప్రారంభమైన శుభవేళ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కవితా దృక్పథంలో సొంత గళంతోనే వ్యక్తీకరించిన అభిప్రాయాలివి. ఆయన ప్రతినలో మనందరం భాగస్వాములమవుదాం.

న్యూ ఇండియా
సమాచార్

సంపుటి 1, సంచిక 14 జనవరి 16-31, 2021

సంపాదకుడు
కె.ఎస్. ధత్వాలియా, పిడిజి, పిఐబి, న్యూఢిల్లీ

కన్సల్టింగ్ ఎడిటర్
వినోద్ కుమార్
సంతోష్ కుమార్

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
శరత్ కుమార్ శర్మ

డిజైనర్
రవీంద్ర కుమార్ శర్మ

ముద్రణ, ప్రచురణ
సత్యేంద్ర ప్రకాష్, డిజి, బిఒసి
తరఫున బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్స్

Printed at
Infinity Advertising services Pvt.Ltd.
FBD-One Corporate Park, 10th floor,
New Delhi-Faridabad border, NH-1,
Faridabad-121003

ప్రచురించిన వారు బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్, రెండో అంతస్తు, సూచనా భవన్, న్యూఢిల్లీ -110003

NEW INDIA SAMACHAR

ఆర్ఎన్ఐ దరఖాస్తు నంబర్ : DELTEL/2020/78829

response-nis@pib.gov.in

ఈ సంచికలో

1	సంపాదకీయం	పేజీ. 02
2	మెయిల్ బాక్స్	పేజీ. 03
3	సంక్షిప్త వార్తలు	పేజీ. 04-05
4	నేతాజీ జయంతి	పేజీ. 06-09
5	ఉన్నత విద్య	పేజీ. 10-11
6	బోడో ఒప్పందం	పేజీ. 12
7	ప్రాధాన్యతా పథకం	పేజీ. 13-15
8	కవర్ పేజీ కథనం	పేజీ. 16-23
9	బొమ్మల తయారీలో స్వయం సమృద్ధి	పేజీ. 24-25
10	వ్యవసాయ సంస్కరణలు	పేజీ. 26-27
11	కరోనాపై పోరాటం	పేజీ. 28-29
12	పర్యాటకం	పేజీ. 30-32
13	మంత్రిమండలి నిర్ణయాలు	పేజీ. 33
14	వ్యక్తిత్వం	పేజీ. 34
15	సానుకూల దృక్పథం	పేజీ. 35
16	మన్ కీ బాత్	పేజీ. 36

సంపాదకీయం

సాదర నమస్కారం,

న్యూ ఇండియా సమాచార్ కు మంచి స్పందన వస్తోంది. మీరంతా తాజా సంచిక కోసం ఎంతో ఉత్సుకతతో ఎదురు చూస్తూ ఉండవచ్చు. తొలి దశలో 3 కోట్ల మందికి కొవిడ్-19 వ్యాక్సిన్ ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో నిరాశావహ స్థితిలో కూడా కొత్త సంవత్సరం కొత్త ఆశను తెచ్చింది.

నవ భారత స్వప్నాన్ని ప్రకటించినప్పుడల్లా ప్రభుత్వ విధాన నిర్ణయాల ప్రాధాన్యాల్లో మహిళా సాధికారతకు అగ్రతాంబూలం లభిస్తోంది. 2021 జనవరి 22 నాటికి బేటీ బచావో, బేటీ పఢావో ప్రచారోద్యమం ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకుంటోంది. జనవరి 24వ తేదీన జాతీయ బాలికల దినోత్సవం పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రారంభించిన పలు ప్రచారోద్యమాలు మహిళల పట్ల సమాజంలో గల అభిప్రాయాన్ని ఎలా మార్చాయో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. భారతీయ సంస్కృతిలో మహిళలకు గౌరవనీయమైన స్థానం లభించడమే కాదు వారి అపరిమిత సామర్థ్యాలు కూడా బహిర్గతం అయ్యాయి.

గత ఆరు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం మహిళలపై దృష్టి సారిస్తూ వారు తమ ఆకాంక్షలకు దీటుగా జీవించేందుకు సహాయపడే పలు విధానాలు రూపొందించింది. విద్య, సైన్స్, ఆర్థికరంగం, స్వయం ఉపాధి, రాజకీయాలు, ఎంటర్ ప్రెన్యూర్ షిప్, క్రీడా రంగాల్లోనే కాదు, రక్షణ, పారామిలిటరీ దళాల్లో పోరాట విధుల్లో కూడా మహిళలు తమ సత్తా చాటుతూ ప్రత్యేక స్థానం సొంతం చేసుకున్నారు. ప్రస్తుత ఇష్యూ కవర్ పేజీ కథనంలో మహిళల గొప్పదనం, ఆత్మగౌరవం, స్వయం సమృద్ధికి సంబంధించిన పలు కోణాల్లో కథనాలు ప్రచురించడం జరిగింది. మహిళల విషయంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా ఇవన్నీ ఉన్నాయి.

జనవరి 23వ తేదీన నేతాజీ సుభాశ్ చంద్రబోస్ జయంతి. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏడాది పొడవునా సాగే వేడుకలకు సంబంధించిన ఒక ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని నేతాజీ జీవితం. నేతాజీకి సంబంధించిన పత్రాలను డీ క్లాసిఫై చేయడం గురించి ప్రభుత్వ నిర్ణయం వంటి అంశాలతో ప్రత్యేక నివేదిక ఈ సంచికలో ప్రచురిస్తున్నాం.

అలాగే సాహస హృదయుడు, తొలి పరమ వీర చక్ర అవార్డు గ్రహీత మేజర్ సోమనాథ్ శర్మకు సంబంధించిన స్ఫూర్తిదాయకమైన నివేదిక కూడా ఈ సంచికలో ఉంది. అంతే కాదు, ఇతర ఫీచర్లతో పాటుగా పర్యాటక రంగం, స్టార్టప్ ఇండియాలపై కథనాలున్నాయి.

మీ అమూల్యమైన అభిప్రాయాలు, సూచనలు నిరంతరం తెలియచేస్తూ ఉండండి.

మీ అభిప్రాయాలు మాకు తెలియజేయండి. :

చిరునామా : బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ అండ్ కమ్యూనికేషన్,
రెండవ అంతస్తు, సూచనా భవన్, న్యూఢిల్లీ -110003

e-mail : response-nis@pib.gov.in

మీ అందరి ఆశీస్సులతో

(కె.ఎస్. ధత్వాలియా)

మెయిల్ బాక్స్



గౌరవ అభివాదం.

న్యూ ఇండియా సమాచార్ టీమ్ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ప్రభుత్వ కార్యక్రమాలకు చెందిన తాజా సమాచారం అందిస్తున్నందుకు, పలు ప్రాంతీయ భాషల్లో వాటిని ప్రచురిస్తున్నందుకు, ప్రభుత్వం చేపట్టిన కొత్త పథకాలకు సంబంధించిన సమాచారం అందిస్తున్నందుకు నేను కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

అవకాశం ఉంటే ఈ పక్షపత్రిక ముద్రణ ప్రతిని కూడా అందుబాటులోకి తేవాలని మీకు వినయంగా సూచిస్తున్నాను.

ప్రాంతీయ భాషలో ఈ పత్రిక చదివే అవకాశం కల్పిస్తున్నందుకు, ప్రోత్సహిస్తున్నందుకు, దీనిపై అభిప్రాయాలు తెలియచేస్తున్నందుకు చివరిగా మీకు అభినందనలు తెలియచేస్తున్నాను.

మీ విధేయుడు
కిశోర్ క. శేవ్‌దే

సర్,

ఈ పత్రిక యు.పి.ఎస్.సికి, ఇతర పోటీ పరీక్షలకు హాజరయ్యే ఔత్సాహికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. మీకందరికీ ధన్యవాదాలు.

ps9610022@gmail.com

న్యూ ఇండియా సమాచార్ ప్రోత్సాహకంగానే కాదు, దేశానికి చెందిన వాస్తవ చిత్రాన్ని కూడా అందిస్తోంది. ప్రభుత్వ పథకాల సమాచారాన్ని, ప్రధానమంత్రి ఆలోచనలను అందరి కళ్ల ముందు ఆవిష్కరిస్తోంది.

ఈ పత్రిక క్రమం తప్పకుండా నేను చదవాలనుకుంటున్నాను. నా అడ్రస్‌కు క్రమం తప్పకుండా పంపుతూ ఉండండి.

వందనాలు,
కనికా జైన్
రాట్లాం, మధ్య ప్రదేశ్

సర్,

న్యూ ఇండియా సమాచార్ డిజిటల్ ఇష్యూలు ఎంతో సమాచారం అందించేవిగాను, స్ఫూర్తిదాయకంగాను ఉన్నాయని చెప్పడానికి నేను ఎంతో ఆనందిస్తున్నాను. సీనియర్ సిటిజెన్స్ కోసం ఈ పత్రిక ముద్రణ ప్రతికి కూడా చందాదారుగా చేరాలనుకుంటున్నాను. నాకు సహాయం చేయండి.

అనీష్ తిరూర్
aneeshtir@gmail.com

డియర్ సర్ / మేడమ్

న్యూఇండియా సమాచార్ పేరిట పత్రిక అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అది ఎందో ఉపయోగకరంగా, ఏక సంకలనంగా ఉంది. ప్రభుత్వానికి చెందిన విధానాలు, ప్రణాళికలు, కొత్త పథకాలకు సంబంధించిన తాజా సమాచారం నాకు అందిస్తున్నారు. క్రమం తప్పకుండా నాకు ఈ పత్రిక పంపుతూ ఉండండి.

ధన్యవాదాలు.
ఉమేశ్ చంద్ గర్గ్
umeshchand90@gmail.com

నేను ఇటీవల న్యూ ఇండియా సమాచార్ డిసెంబర్ 1-15, 2020 సంచిక అందుకున్నాను. వర్తమాన పరిస్థితిలో ఇలాంటి ఉపయోగకరమైన పత్రికను ప్రారంభించినందుకు శుభాకాంక్షలు. అందరికీ ఈ పత్రిక ఎంతో విలువైనది, నిర్మాణాత్మకమైనది. చక్కగా దీన్ని సంపుటీకరిస్తున్నారు.

న్యూ ఇండియా సమాచార్ ఇంగ్లీష్, బెంగాలీ భాషల్లో క్రమం తప్పకుండా మాకు అందాలని కోరుతున్నాను. మీ బృందం అందరికీ శుభాభినందనలు.

డాక్టర్ చందన్ బసు
Email id outlineofindia@gmail.com

చిరుతపులుల జనాభా 60% వృద్ధి



దేశంలో పులులు, సింహాల జనాభా పెరిగిన అనంతరం ఇప్పుడు చిరుత పులుల జనాభా కూడా వృద్ధి చెందింది. 2014 నాటి సర్వే ప్రకారం చిరుత పులుల జనాభా సంఖ్య 7,910 గా ఉండగా ఇప్పుడు తాజాగా 12,852 చిరుతపులులు పెరిగినట్టు గణాంకాలు తెలుపుతున్నాయి. 2014 నుంచి ఇప్పటికి వాటి జనాభా 60 శాతం పెరిగిందన్న మాట. మధ్యప్రదేశ్ (3,421), కర్ణాటక (1,783), మహారాష్ట్ర (1690) అధిక సంఖ్యలో 3,42,11,783 చిరుతపులులున్నాయి. పాటర్న్ రికగ్నిషన్ సాఫ్ట్ వేర్ ఉపయోగించి 51,337 చిరుతపులుల ఫొటోలు తీయగా వాటిలో 5,240 పెద్ద చిరుతపులులను గుర్తించారు. గణాంకాల విశ్లేషణ ప్రకారం చిరుతపులుల జనాభా 12,800 అంటే పులుల స్థాయిలో పెరిగాయి.

విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలో జాప్యం ఇక ఇప్పుడు శిక్షార్హం

వినియోగదారులకు సాధికారత కల్పించడంలో కొత్త శకాన్ని ఆవిష్కరిస్తూ కొత్త కనెక్షన్ల జారీ, ఆన్ లైన్ లో బిల్లుల చెల్లింపునకు సంబంధించి ప్రభుత్వం కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది. ఇందుకు అనుగుణంగా విద్యుత్ (వినియోగదారుల హక్కులు) నిబంధనలు, 2020 కింద విద్యుత్ వినియోగదారులకు హక్కులను కల్పించింది. వీటి ప్రకారం మెట్రో నగరాల్లో 7 రోజులు, ఇతర నగరాల్లో 15 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 30 రోజుల్లో వినియోగదారులు విద్యుత్ కనెక్షన్లు పొందగలుగుతారు. ఈ నిబంధన ఉల్లంఘించిన వారికి జరిమానా విధిస్తారు. ఈ కొత్త నిబంధనలతో దేశంలోని 30 కోట్ల మంది ప్రస్తుత, కొత్త వినియోగదారులు లాభం పొందుతారు. కొత్త విద్యుత్ కనెక్షన్లు, రిఫండ్లు, ఇతర సేవలను వారికి నిర్దేశిత కాలపరిమితిలోనే అందించాల్సి ఉంటుంది.

డిసెంబర్ లో చారిత్రక గరిష్ఠ స్థాయిలో జి.ఎస్.టి వసూలు

ఆర్థిక రంగంలో ఏర్పడిన రికవరీ, జి.ఎస్.టి ఎగవేతదారులపై నిర్వహించిన దాడులు మంచి ఫలితాలనందించడంతో 2020 డిసెంబర్ నెలలో జి.ఎస్.టి వసూలు రూ.1.15 లక్షలకు పెరిగింది. గత ఏడాది ఇదే నెలలో వసూలైన జి.ఎస్.టి కన్నా ఇది 12 శాతం ఎక్కువ. అలాగే జి.ఎస్.టి ని ప్రవేశపెట్టిన తర్వాత డిసెంబర్ లో వసూలైనదే గరిష్ఠ మొత్తం. ఇప్పటివరకు 2019 ఏప్రిల్ లో వసూలైన రూ.1.13 లక్షల కోట్ల జి.ఎస్.టి నే గరిష్ఠంగా వసూలైన పన్నుగా గుర్తింపు పొందింది. ఇప్పుడు ఆ రికార్డు చెరిగిపోయింది. అంతే కాదు 2020 నవంబర్ నెలలో వసూలైన రూ.1.04 కోట్ల జి.ఎస్.టి కన్నా కూడా డిసెంబర్ నెల వసూలు ఎంతో అధికం. గత 21 నెలల కాలంలో కూడా అత్యధిక నెలవారీ వసూలు ఇదే.

''డాక్ పే'' యాప్ ను ఆవిష్కరించిన ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు

జనాభాలోని చిట్టచివరి వ్యక్తికి కూడా డిజిటల్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కల్పించాలన్న ప్రయత్నాల్లో భాగంగా పోస్టల్ శాఖ (డిఓపి), ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపిపిబి) 2020 డిసెంబర్ 15వ తేదీన కొత్త డిజిటల్ చెల్లింపుల యాప్ డాక్ పే"ను ఆవిష్కరించింది. దేశీయ నగదు బదిలీ (డిఎంటి) విధానంలో సన్నిహితులకు డబ్బు పంపడంతో పాటు ప్రజలు తాము అందుకున్న సేవలు/వస్తువులు విక్రయించిన వ్యాపారులకు యుపిఐ, డెబిట్ కార్డుల సహాయంతో డిజిటల్ చెల్లింపులు చేయడం, బయోమెట్రిక్స్ ద్వారా నగదురహిత చెల్లింపులు చేయడం, ఏ బ్యాంకు కస్టమర్లయినా ఆధార్ అనుసంధానిత చెల్లింపు సర్వీసుల ద్వారా ఇంటర్ ఆపరబుల్ బ్యాంకింగ్ సేవలు అందుకోవడం, యుటిలిటీ బిల్లుల చెల్లింపు వంటి సేవలు అందుకోగలుగుతారు. "డాక్ పే" డిజిటల్ చెల్లింపుల యాప్ మాత్రమే కాదు, ఇండియా పోస్ట్, ఐపిపిబి అందించే డిజిటల్ ఫైనాన్షియల్ సర్వీసులు, సహాయక బ్యాంకింగ్ సర్వీసులు కల్పించే ఒక చక్కని మాధ్యమం.

ప్రధానమంత్రికి "లీజియన్ ఆఫ్ మెరిట్" అవార్డు

అమెరికాలో అత్యున్నత పురస్కారం "లీజియన్ ఆఫ్ మెరిట్ అవార్డు"ను అమెరికా అధ్యక్షుడు గత నెలలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి ప్రదానం చేశారు. భారతదేశం అంతర్జాతీయ శక్తిగా ఎదిగేందుకు ఆయన అందించిన నిలకడతో కూడిన నాయకత్వం, దార్శనికతకు; భారత-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం పురోగతి, ప్రపంచ శాంతి, సుసంపన్నతలకు ఆయన అందించిన అసాధారణ సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు శ్రీ మోదీకి లభించింది. ఇతర దేశాల అధినేతలు లేదా ప్రభుత్వాధినేతలకు అమెరికా అధ్యక్షుడు అందించే అత్యున్నత పురస్కారం ఇది. అమెరికాలో భారత రాయబారి శ్రీ తరణ్ జిత్ సింగ్ సంధు ప్రధానమంత్రి తరఫున ఈ అవార్డు అందుకున్నారు.

అక్టోబర్ లో ఇపిఎఫ్ఓకు 11.55 లక్షల కొత్త నికర చందాదారులు

2020 అక్టోబర్ నెలలో ఇపిఎఫ్ఓ చందాదారుల సంఖ్య దేశంలో ఉపాధి కల్పన ఎంత విస్తారంగా ఉన్నది తెలియచేస్తుంది. 2020 డిసెంబర్ 20వ తేదీన ఇపిఎఫ్ఓ విడుదల చేసిన పేరోల్ డేటా ప్రకారం 2020 అక్టోబర్ నెలలో నికరంగా 11.55 లక్షల మంది కొత్త చందాదారులు జోడయ్యారు. అక్టోబర్ లో చందాదారులుగా చేరిన వారితో పాటుగా ఆ నెలలో అందుకున్న వేతనంలో ఇపిఎఫ్ఓ వాటా జమ అయిన వారు కూడా ఈ కొత్త చందాదారుల్లో ఉన్నారు. కొవిడ్-19 మహమ్మారి కాలంలో కూడా వర్తమాన ఆర్థిక సంవత్సరం (2020 ఏప్రిల్ నుంచి అక్టోబర్) ఇప్పటి వరకు 39.33 లక్షల మంది కొత్త చందాదారులు జోడయ్యారు. రాష్ట్రాల వారీ పేరోల్ గణాంకాల ప్రకారం మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, హర్యానా రాష్ట్రాలు ఉపాధి రికవరీ కాలచక్రంలో ముందువరుసలో కొనసాగుతున్నాయి. వర్తమాన ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ మధ్య తొలి ఏడు నెలల కాలంలో నికర పేరోల్స్ లో 53 శాతం వృద్ధి (39.33 లక్షలు) ఏర్పడింది.

ఇక టోల్ బూత్ రహిత జాతీయ రహదారులు

పౌరుల "జీవన సౌలభ్యానికి" ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇక నుంచి జాతీయ రహదారులపై టోల్ గేట్ల వద్ద పెద్ద క్యూలు గతంలో మాట కానున్నాయి. రాబోయే రెండు సంవత్సరాల కాలంలో దేశంలో టోల్ బూత్ రహదారులు కనిపించబోతున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులు, ఎంఎస్ఎంఇ శాఖల మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ ఈ విషయం ప్రకటిస్తూ దేశవ్యాప్తంగా ఎలాంటి అవరోధాలు లేకుండా వాహనాల కదలికలకు వీలు కల్పించడం కోసం జిపిఎస్ టెక్నాలజీ అనుసంధానిత టోల్ కలెక్షన్ విధానాన్ని ప్రభుత్వం ఖరారు చేసిందని చెప్పారు. దీని కింద వాహన కదలికల ఆధారంగా వాహన చోదకుడు లేదా యజమాని బ్యాంకు ఖాతా నుంచి నేరుగా టోల్ ఫీజు డిడక్షన్ జరుగుతుంది. ఇప్పుడు కొత్త వాణిజ్య వాహనాలన్నీ వాహన ట్రాకింగ్ సిస్టమ్ తో వస్తున్నాయి. పాత వాహనాలకు జిపిఎస్ టెక్నాలజీ అమర్చే ప్రణాళిక ప్రభుత్వం ముందుంది. వచ్చే మార్చి నాటికి దేశంలో టోల్ కలెక్షన్ రూ.34,000 కోట్లకు చేరనుంది. జిపిఎస్ టెక్నాలజీ విధానంతో రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో మొత్తం టోల్ ఆదాయం రూ.1,34,000 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. ■

మహా నాయకునికి ఘన నివాళి

భారత తొలి ప్రధానమంత్రి పేరు ఎవరినైనా చెప్పమని అడిగితే పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పేరు ఠక్కున చెప్పేస్తారు. కాని ఎవరికైనా భారతదేశ తొలి ప్రావిజనల్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందెవరో తెలుసునా? భారతదేశం స్వాతంత్ర్యం పొందడానికి ముందే నేతాజీ సుభాశ్ చంద్ర బోస్ తొలి ప్రావిన్షియల్ ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఈ ప్రభుత్వ ప్రధానమంత్రి కూడా ఆయనే. అజాద్ హింద్ ప్రభుత్వం ఏర్పాటైన 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 2018 అక్టోబర్ 21వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోట బురుజులపై జాతీయ పతాకం ఎగురవేశారు. నేతాజీ 125వ జయంతిని పురస్కరించుకుని 2021 జనవరి 23వ తేదీన దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తున్నారు.

1897 జనవరి 23వ తేదీన ఒడిశాలోని కటక్ లో జానకీనాథ్ బోస్ ఈ మధ్యాహ్నం ఒక మగబిడ్డ జన్మించాడు అని డైరీలో రాసుకున్నారు. తన కుమారుడు ఐసిఎస్ అధికారి కావాలని ఆ తండ్రి ఆకాంక్షించారు. 1920 సంవత్సరంలో ఆ కుమారుడు తండ్రి కలను సాకారం చేస్తూ దేశవ్యాప్తంగా జరిగిన పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణుడై నాల్గవ స్థానం సంపాదించాడు. కాని అందుకు భిన్నంగా ఆయన తన మాతృభూమి సేవను గమ్యంగా చేసుకున్నాడు.

''అమ్మా, మన దేశం ఎంత కాలం ఇలా తలవంచుకుని ఉండాలి? దయనీయంగా నిలిచి ఉన్న భారతమాత సేవకు స్వప్రయోజనాలు విడనాడి జీవితాన్ని అంకితం చేసే ఒక్క కుమారుడు కూడా లేడా? ఎప్పుడు మేం ఈ నిద్ర నుంచి మేల్కొనాలి చెప్పు, తల్లీ?'' అని ఆయన మాతృభూమిని సంబోధిస్తూ 15-16 సంవత్సరాల వయసులోనే హృదయాన్ని ద్రవింపచేసే లేఖ రాశారు. బహుశ ఈ ప్రేమ, దేశభక్తి కారణంగానే బ్రిటిష్ ప్రభుత్వానికి ఊడిగం చేసే ఐసిఎస్ అధికారి హోదాలో ఉద్యోగం కొనసాగించలేకపోయి ఉంటారు.

“నేతాజీ సుభాష్ చంద్ర బోస్ సాహసం అందరికీ సుపరిచితమే. అసాధారణ ప్రతిభ గల పండితుడు, సైనికుడు, రాజనీతిజ్ఞుడు అయిన ఆయన 125వ జయంతి వేడుకలు మనం త్వరలో ప్రారంభించుకోబోతున్నాం. అందుకోసం ఒక అత్యున్నత స్థాయి కమిటీ ఏర్పాటయింది. అందరూ చేతులు కలిపి రండి, ఈ ప్రత్యేక వేడుకను మనం భారీ ఎత్తున నిర్వహించుకుందాం.”

- 2020 డిసెంబర్ 21వ తేదీన ట్విట్టర్ సందేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

1921 సంవత్సరంలో ఆయన ఇండియన్ సివిల్ సర్వీస్ కు రాజీనామా చేయడం ద్వారా ఈ బాధ్యత చేపట్టాలనుకుని ఉంటారు. తన సోదరుడు శరత్ చంద్ర బోస్ కు ఒక లేఖ రాస్తూ "త్యాగాలు, బాధలు చిందించే ఈ భూమి పైనే మనం జాతీయ సౌధాన్ని నిర్మించుకోగలమా" అని ప్రశ్నించారు. ఉద్యోగానికి రాజీనామా చేసిన తర్వాత ఆయన దేశబంధు చిత్తరంజన్ దాస్ సలహాతో మహాత్మాగాంధీని కలిసేందుకు వెళ్లారు. ఆ తర్వాత ఆయన ఒక గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు, ఆలోచనాపరుడుగా మారారు. తన జీవితం మొత్తాన్ని భారత స్వాతంత్ర్య పోరాటానికి అంకితం చేశారు. భారతదేశం ఆయనను నేతాజీ సుభాష్ చంద్ర బోస్ గా తెలుసుకుంది. మహాత్మాగాంధీని "జాతి పిత"గా ప్రస్తావించిన తొలి వ్యక్తి నేతాజీ. 1921 నుంచి 1941 మధ్య కాలంలో బ్రిటిష్ పాలకులు ఆయనను 11 సార్లు జైలులో నిర్బంధించారు. 1943 అక్టోబర్ 21వ తేదీన సుభాష్ చంద్రబోస్ భారతదేశ తొలి ప్రావిజనల్

నేతాజీ వారసత్వాన్ని పరిరక్షించే కృషి

2014లో శ్రీ మోదీ సారథ్యంలోని ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచి నేతాజీ సుభాష్ చంద్ర బోస్ ప్రసాదించిన ఘన వారసత్వాన్ని, పరిరక్షించేందుకు పలు చర్యలు తీసుకుంది.

నేతాజీ ఏర్పాటు చేసిన అజాద్ హింద్ ప్రభుత్వ 75వ వార్షికోత్సవ వేడుకలకు గుర్తుగా, గౌరవ సూచకంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2018 అక్టోబర్ 21వ తేదీన ఎర్రకోట బురుజుల నుంచి జాతీయ పతాక ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు కాకుండా మరో సందర్భంలో ఎర్రకోట నుంచి జాతీయ పతాక ఎగురవేయడం ఇదే ప్రథమం. ఈ సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ మోదీ మాట్లాడుతూ "ఇదే ఎర్రకోట నుంచి విజయోత్సవ వేడుక జరగాలని 75 సంవత్సరాల క్రితం నేతాజీ సుభాష్ చంద్రబోస్ కల గన్నారు. ఈ ఎర్రకోట నుంచి ఒక రోజు సంపూర్ణ గౌరవంతో త్రివర్ణ పతాక ఎగురుతుందని అజాద్ హింద్ ప్రభుత్వ తొలి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో నేతాజీ అన్నారు. ఈ రోజున 125 కోట్ల మంది జనాభా గల ఈ దేశం నవభారత సంకల్పం, నేతాజీ సుభాష్ చంద్రబోస్ కలలు గన్న నవభారత ఆవిష్కార సంకల్పంతో ముందుకు కదులుతోంది" అన్నారు. అదొక్కటే కాదు, 2018 సంవత్సరంలో అండమాన్, నికోబార్ దీవుల సందర్శన సమయంలో అక్కడ నేతాజీ సుభాష్ చంద్రబోస్ త్రివర్ణ పతాకం ఎగురవేసిన 75వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

ఇత్తేహాద్, ఇత్మాద్, ఖుర్బానీ

- భారత స్వాతంత్ర్య పోరాటం పేరిట బోస్ రెండు సంపుటాల పుస్తకం రచించారు.
- 1941 నవంబర్ లో సుభాష్ చంద్రబోస్ బెర్లిన్ లో స్వేచ్ఛా భారత కేంద్రం, స్వేచ్ఛా భారత రేడియోగా ప్రసిద్ధి పొందిన అజాద్ హింద్ రేడియో ప్రారంభించారు.
- ఇత్తేహాద్ (ఐక్యత), ఇత్మాద్ (విశ్వాసం), ఖుర్బానీ (త్యాగం) అజాద్ హింద్ లక్ష్యమని ప్రకటించారు.

125వ జయంతిని పురస్కరించుకుని ఏడాది పాటు వేడుకలు

నేతాజీ సుభాశ్ చంద్రబోస్ 125వ జయంతి వేడుకల నిర్వహణకు ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా నాయకత్వంలోని ఈ ఉన్నత స్థాయి స్మారక కమిటీలో నిపుణులు, చరిత్రకారులు, రచయితలు, నేతాజీ సుభాశ్ చంద్రబోస్ కుటుంబ సభ్యులకు సభ్యత్వం కల్పించారు. ఇండియన్ నేషనల్ ఆర్మీకి చెందిన ప్రముఖులు కూడా వారిలో ఉన్నారు. 2021 జనవరి 23వ తేదీ నుంచి ప్రారంభమై ఏడాది పాటు సాగే ఈ స్మారక వేడుకలో ఏయే కార్యక్రమాలు నిర్వహించేది ఆ కమిటీ నిర్ణయిస్తుంది. ఈ 125వ జయంతి వేడుకల సందర్భంగా ఢిల్లీ, కోల్ కతాతో పాటు నేతాజీకి, ఇండియన్ నేషనల్ ఆర్మీకి అనుబంధం ఉన్న దేశవిదేశాల్లోని వివిధ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతాయి. నేతాజీ 125వ జయంతి వేడుకల సందర్భంగా కోల్ కతాలోని విక్టోరియా మెమోరియల్ లో ఒక భారీ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్టు సాంస్కృతిక శాఖ కార్యదర్శి శ్రీ రాఘువేంద్ర సింగ్ చెప్పారు. ఈ వేడుకల్లో భాగంగా పశ్చిమ బెంగాల్ లో "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" అంశంపై సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరుగుతాయి.

ప్రభుత్వం ఏర్పాటును ప్రకటించారు. ఆ ప్రభుత్వానికి ప్రధానమంత్రి, రక్షణ మంత్రి, విదేశాంగ మంత్రి కూడా ఆయనే. లెఫ్టనెంట్ కల్నల్ ఎ.సి.ఛటర్జీ ఆర్థికమంత్రిగాను, ఎ.ఎస్. అయ్యర్ ప్రచార, పబ్లిసిటీ శాఖ మంత్రిగాను, రాస్ బిహారీ బోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ ప్రభుత్వానికి సుప్రీం సలహాదారుగాను పని చేశారు.

తొమ్మిది దేశాలు అప్పట్లో బోస్ ప్రభుత్వానికి అధికారిక గుర్తింపును ప్రకటించాయి. 1943 అక్టోబర్ 23వ తేదీన ఆయన ప్రభుత్వానికి తొలి గుర్తింపు ఇచ్చిన దేశం జపాన్. ఆ తర్వాత జర్మనీ, ఫిలిప్పీన్స్, థాయ్ లాండ్, మంచూరియా, క్రొయేషియా గుర్తింపు ఇచ్చాయి. జపాన్ తో కలిసి ఆజాద్ హింద్ ఫౌజ్ ప్రభుత్వం బర్మా (ఇప్పుడు మయన్మార్) ద్వారా భారతదేశ ఈశాన్య ప్రాంతంలోకి చొరబడే ప్రణాళిక రూపొందించింది. అప్పట్లో జపాన్ ఆక్రమణలో ఉన్న మయన్మార్ రాజధాని రంగూన్ ను బోస్ తన కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా (హెడ్ క్వార్టర్) చేసుకున్నారు. 1944 మార్చి 18వ తేదీన బోస్, ఇండియన్ నేషనల్ ఆర్మీకి చెందిన ఆయన సైనిక బలగాలు కొహిమాలో ప్రవేశించాయి.

60 సంవత్సరాల అనంతరం నేతాజీ ఫైల్స్ డీ క్లాసిఫికేషన్







నేతాజీ సుభాశ్ చంద్రబోస్ మరణం చుట్టూ ఉన్న అనుమానాస్పద సంఘటనలపై దర్యాప్తు జరిపేందుకు కనీసం మూడు కమిటీలు ఏర్పాటయ్యాయి. కాని ప్రతీ ఒక్క కమిటీ నివేదిక దుమ్ము కొట్టుకుపోయాయి. 2014 సంవత్సరంలో ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీ నరేంద్ర మోదీ ఈ దిశగా చొరవ తీసుకున్నారు. 2015 అక్టోబర్ 14వ తేదీన నేతాజీ సుభాశ్ చంద్రబోస్ కుటుంబ సభ్యులు 35 మంది ప్రధానమంత్రిని కలిశారు. "చరిత్రను మరిచిపోయే జాతి చరిత్ర సృష్టించే శక్తిని కూడా కోల్పోతుంది. చరిత్రను తొక్కి పెట్టడానికి కారణం ఏదీ నాకు కనిపించడంలేదు. అందుకే మా ప్రభుత్వం నేతాజీకి చెందిన ఫైళ్ల డీ క్లాసిఫికేషన్ ప్రక్రియ చేపట్టబోతోంది" అని ఆ సమావేశం అనంతరం ప్రధానమంత్రి అన్నారు. ఆ తర్వాత 2015 డిసెంబర్ 4వ తేదీన ప్రభుత్వం నేతాజీకి సంబంధించిన 33 ఫైళ్లను తొలి విడతగా నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియాకు అందచేసింది. 2016 జనవరి 23వ తేదీన నేతాజీ జయంతి వార్షికోత్సవం సందర్భంగా 100 ఫైళ్లకు సంబంధించిన డిజిటల్ కాపీలు ప్రధానమంత్రి విడుదల చేశారు. నేతాజీకి సంబంధించిన ఫైళ్లన్నింటినీ www.netajipapers.gov.in వెబ్ పోర్టల్ లో చూడవచ్చు.

- ఎర్రకోటలో సుభాశ్ చంద్రబోస్ మ్యూజియం ఏర్పాటు చేశారు. దీనితో పాటుగా కోల్ కతాలో మరో మ్యూజియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.
- 2018 సంవత్సరంలో అండమాన్, నికోబార్ లోని మూడు దీవులకు పేర్లు మార్చారు. రాస్ ఐలండ్ కు సుభాశ్ చంద్ర బోస్ ద్వీప్ గా; నీల్ ఐలండ్ కు షాహీద్ ద్వీప్ గా; హేవ్ లాక్ ఐలండ్ కు స్వరాజ్ దీప్ గా నామకరణం చేశారు.
- వైపరీత్యాల నిర్వహణలో అసాధారణమైన కృషి చేసిన వ్యక్తులు, సంస్థలకు ప్రదానం చేయడం కోసం 2018లో ప్రభుత్వం సుభాశ్ చంద్రబోస్ ఆపదా ప్రబంధన్ పురస్కార్ పేరిట వార్షిక అవార్డును ఏర్పాటు చేసింది.

జాతీయ పతాక, జాతీయ గీతంపై నిర్ణయం

రబీంద్రనాథ్ ఠాగూర్ రచించిన జనగణమన గీతాన్ని ఇండియన్ నేషనల్ ఆర్మీ జాతీయ గీతంగా బోస్ నిర్ణయించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత ప్రభుత్వం ఇదే గీతాన్ని జాతీయ గీతంగా ధ్రువీకరించింది.

జైహింద్ ప్రజలు పరస్పరం చేసుకునే ఉమ్మడి అభివాదంగా ఆయన నిర్ణయించారు. అన్ని మతవర్గాలకు ఆమోదనీయంగా ఉండి, చక్కగా ధ్వనించే ఉమ్మడి అభివాదం అన్వేషించాలని ఆయన తన అనుచరులను కోరారు. బోస్ వ్యక్తిగత కార్యదర్శి, అభిభాషకుడు అబిద్ హసన్ జైహింద్ పదాన్ని సూచించారు. బోస్ కి అది ఎంతో నచ్చింది. ఇండియన్ నేషనల్ ఆర్మీలోని అన్ని క్యాడర్లలోని వారు పరస్పర పలకరింపుగా జైహింద్ ఉపయోగించడం ప్రారంభించారు. అలాగే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కు చెందిన ఆకుపచ్చ, కాషాయం, శ్వేత వర్ణాలతో కూడిన త్రివర్ణ పతాకాన్ని అజాద్ హింద్ ప్రభుత్వ జాతీయ పతాకంగా స్వీకరించారు. ■

అందరికీ విద్య, అందరికీ అభివృద్ధి ఫలాలు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మక కేంద్రీయ విశ్వవిద్యాలయాలైన అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ, విశ్వభారతి యూనివర్సిటీల విద్యార్థులలో స్ఫూర్తి నింపారు. ఈ మేరకు 'ఆత్మనిర్భర భారత్' ఉద్యమంలో వారు కీలకపాత్ర పోషించాల్సి ఉందని నొక్కిచెప్పారు.

ప్రతి పౌరుడికీ రాజ్యాంగపరమైన హక్కులపై భరోసా ఇచ్చే దిశగా దేశం నేడు ముందడుగు వేస్తోంది. ఒక మతానికి చెందిన కారణంగా ఏ ఒక్కరూ వెనుకబడరాదన్నదే 'అందరూ కలిసి-అందరి వికాసం' ('సబ్ కా సాథ్, సబ్ కా విశ్వాస్') ప్రతినకు మూలం. ఈ ఆలోచన ప్రక్రియ ద్వారా 'ఆత్మనిర్భర్ భారత్'కు ప్రాధాన్యంవైపు మన దేశం పయనిస్తోంది. ఈ మేరకు తన మనోభావాలను ప్రతిబింబిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశంలోని రెండు అత్యంత ప్రతిష్టాత్మక కేంద్రీయ విశ్వవిద్యాలయాలైన అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ, విశ్వభారతి యూనివర్సిటీల విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. ''దేశం ఇవాళ ప్రతి పౌరుడూ ఎలాంటి వివక్షకూ తావు లేకుండా ప్రగతి ఫలాలను పొందగల మార్గంలో ప్రయాణిస్తోంది. అంతేకాకుండా రాజ్యాంగం ద్వారా సంక్రమించే ప్రతి ఒక్కరి హక్కులకు, భవిష్యత్తుకు భరోసా ఇచ్చే దిశగా ముందడుగు వేస్తోంది. ఆ విధంగా మతం పేరిట ఏ ఒక్కరూ వెనుకబడరాదన్న లక్ష్యంవైపు కదులుతోంది. ప్రతి ఒక్కరూ ముందంజ వేసేందుకు నేడు సమాన అవకాశాలు ఉన్నందున అందరూ తమ స్వప్నాలను సాకారం చేసుకోగలరు. 'సబ్ కా సాథ్, సబ్ కా విశ్వాస్' అన్నదే దీనికి ప్రాతిపదిక.దేశం అనుసరిస్తున్న

వివక్షకు తావులేని ప్రగతి



40 కోట్ల మందికి పైగా పేదల బ్యాంకు ఖాతాలు ప్రారంభం

2 కోట్ల మందికి పైగా పేదలకు పక్కా ఇళ్లు మంజూరు

8 కోట్ల మందికి పైగా మహిళలకు వంటగ్యాస్ కనెక్షన్లు

80 కోట్ల మంది దేశవాసులకు కరోనా మహమ్మారి సమయంలో ఉచిత రేషన్ పంపిణీ

50 కోట్ల మంది ప్రజలకు రూ. 5 లక్షల వరకు ఖర్చుతో ఉచిత వైద్యం

ముహమ్మదన్ ఆంగ్లో-ఓరియంటల్ కాలేజీ నుంచి ఎఎంయు వరకూ

ఎఎంయు ను సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ 1877లో స్థాపించారు. దీనికిముందు ఇది ముహమ్మదన్ ఆంగ్లో-ఓరియంటల్ కాలేజీగా ప్రాచుర్యంలో ఉండేది. తర్వాత 1920లో అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ చట్టం కింద ఎఎంయు గా ఏర్పడింది. ఈ విశ్వవిద్యాలయానికి మళప్పురం (కేరళ), ముర్షిదాబాద్ (పశ్చిమ బెంగాల్), కిషన్ గంజ్ (బీహార్)లలో శాఖా ప్రాంగణాలున్నాయి. ఈ నేపథ్యంలో 2020 డిసెంబరు 22న శతాబ్ది వేడుకల స్మారక ప్రత్యేక తపాలాబిళ్లను ప్రధానమంత్రి ఆవిష్కరించారు.

ప్రధాని ప్రసంగంలో ముఖ్యాంశాలు

- మనం నవ భారత ఆదర్శం గురించి మాట్లాడుతున్నామంటే- దేశమూ, సమాజ ప్రగతి అందులో కీలకాంశాలనీ, వీటిని రాజకీయ కోణం నుంచి చూడరాదని అర్థం
- ప్రతి ఒక్కరూ ఎలాంటి వివక్షకూ తావులేకుండా ప్రగతి ఫలాలను పొందే మార్గంలో దేశం నేడు పయనిస్తోంది
- ముస్లిం బాలికల విద్య, వారి సాధికారతపై ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తోంది. ఈ మేరకు ఆరేళ్లలో దాదాపు కోటి మంది ముస్లిం బాలికలకు ఉపకార వేతనాలు మంజూరు చేసింది
- ఒకప్పుడు మరుగుదొడ్లు లేనందువల్ల దేశంలో చదువు మానేసే ముస్లిం బాలికల సంఖ్య 70 శాతానికి పైగా ఉండేది. అయితే, స్వచ్ఛ భారత్ మిషన్ మొదలైన తర్వాత గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది. దీంతో చదువు మానేసే బాలికల సంఖ్య సుమారు 30 శాతానికి తగ్గింది
- ముమ్మారు తలాక్ దుస్సంప్రదాయాన్ని అంతం చేయడం ద్వారా ఆధునిక ముస్లిం సమాజ నిర్మాణ కృషి దిశగా దేశం ముందడుగు వేసింది

విశ్వభారతి విశ్వవిద్యాలయం: అభ్యాసానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సంస్థ

దేశంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో విశ్వభారతి అత్యంత పురాతనమైనది. దీన్ని 1921లో గురుదేవులు రవీంద్రనాథ్ ఠాగూర్ స్థాపించారు. ఆ తర్వాత 1951 మే నెలలో పార్లమెంటు చట్టం ద్వారా కేంద్రీయ విశ్వవిద్యాలయంగా, 'జాతీయ ప్రాధాన్య సంస్థ'గా ప్రకటించబడింది. ఈ నేపథ్యంలో 2020 డిసెంబర్ 24నాటి విశ్వవిద్యాలయ శతాబ్ది వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ కూడా భాగస్వామి అయ్యారు.

- విశ్వ భారతి వందేళ్ల పయనం చాలా ప్రత్యేకమైనది. భరతమాత కోసం గురుదేవుని దార్శనికత, కఠోర పరిశ్రమ, ఆదర్శాలకు విశ్వభారతి వాస్తవ ప్రతిరూపం
- స్వావలంబన భారత సాధన కూడా గురుదేవుని ఆదర్శంలో భాగమే
- భారతదేశ సంక్షేమ సాధన ద్వారా ప్రపంచ సంక్షేమ సాధన మార్గమే 'ఆత్మనిర్భర్ భారత్ అభియాన్'
- విశ్వభారతి సందేశాన్ని మన దేశం ప్రపంచం మొత్తానికీ విస్తరింపజేస్తోంది. అందులో భాగంగానే అంతర్జాతీయ సౌర కూటమి ద్వారా పర్యావరణ పరిరక్షణవైపు భారత్ నేడు ప్రపంచాన్ని నడిపిస్తోంది
- పారిస్ ఒప్పంద పర్యావరణ లక్ష్యాల సాధనలో సవ్యమార్గాన పయనిస్తున్న ఏకైక దేశం భారత్
- గురుదేవుని దార్శనికత ప్రకారం.. భారతదేశంలో ఉత్తమమైన వాటి నుంచి ప్రపంచం లబ్ధి పొందాలి. అదేవిధంగా భారత్ కూడా ప్రపంచంలోని మంచి అంశాల నుంచి నేర్చుకుంటూ ఉండాలి.
- కొత్త జాతీయ విద్యా విధానం ద్వారా భారత్ ఈ లక్ష్యాన్ని సాధించేందుకు యత్నిస్తోంది. ఈ విద్యా విధానం అమలులో విశ్వభారతి ప్రధాన పాత్ర పోషిస్తోంది

విధానాలు, లక్ష్యాలలో ప్రతిబింబిస్తున్న సంకల్పం ఇదే. నేడు పేదల కోసం దేశం రూపొందించే పథకాల ప్రయోజనాలు మతం లేదా విశ్వాసాలతో నిమిత్తం లేకుండా సమాజంలోని ప్రతి వర్గానికీ అందుతున్నాయి'' అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విశ్వభారతి, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం (బిహెచ్‌యు), అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం (ఎఎంయు), మైసూర్ విశ్వవిద్యాలయం, ఢిల్లీ విశ్వవిద్యాలయం, మహాత్మా గాంధీ కాశీ విద్యాపీఠం, గుజరాత్ విద్యాపీఠం వంటి విశ్వవిద్యాలయాల్లో భారతదేశపు అత్యున్నతమైన విద్యా వారసత్వం ప్రతిఫలిస్తోంది. భారత్ మేధో ప్రగతిలో నవశకం దిశగా సాగుతున్న కాలంలో ఈ అత్యున్నత అభ్యసన సంస్థలు ఏర్పాటయ్యాయి. ఆ మేరకు 'న్యూ ఇండియా' వైపు దేశం పయనిస్తున్న నేటి కాలంలో ఈ సంస్థలకు గల ప్రాముఖ్యం మరింత సందర్భోచితంగా మారింది. ఈ సంస్థలు భారత జాతీయ ఉద్యమ సమయంలో మేధోపరంగా అత్యంత అవశ్యమైన ఉత్తేజాన్ని నింపాయి. అదే తరహాలో ఇప్పుడు కూడా ఈ సంస్థలు 'స్వావలంబన భారతం' స్వప్న సాకారంలో కీలకపాత్ర పోషిస్తాయి. ■

బంగారు భవిష్యత్ వైతాళికుడు

గత 27 ఏళ్లలో ఇది మూడో ఒప్పందం: తీర్చవలసిన డిమాండ్లు ఏవీలేవు

కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు-బోడో శ్రేణుల మధ్య 2020 జనవరి నాటి ఓ కార్యక్రమంలో చారిత్రక ఒప్పందం తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇలా అన్నారు.. ''ఈశాన్య భారతంలో, నక్సలైట్ ప్రాబల్య ప్రాంతాల్లో లేదా జమ్ము, కశ్మీర్‌లో ఆయుధాలు, హింసపై ఇప్పటికీ నమ్మకం వీడనివారికి ఇదే నా అభ్యర్థన- మీరంతా బోడో యువత స్ఫూర్తితో ఉత్తేజం పొంది, ప్రధాన జనజీవన స్రవంతిలోకి రండి.. వెంటనే వెనుదిరగండి.. జీవితాన్ని ఆస్వాదించండి.'' ఒకనాటి కల్లోల ఈశాన్య భారత ప్రాంతంలో తిరుగుబాట్లు నేడు క్రమేణా తగ్గుముఖం పడుతూ శాంతి నెలకొంటూండటానికి ఈ సందేశ ప్రభావమే కారణం. బోడో ప్రతినిధులతో 1993-2020 మధ్య 27 ఏళ్ల కాలంలో ఇటువంటి ఒప్పందం కుదరడం ఇది మూడోసారి. లోగడ 1993, 2003 సంవత్సరాల్లో రెండు ఒప్పందాలు కుదిరినప్పటికీ ప్రతిసారి ఏదో ఒక డిమాండ్ నెరవేరని పరిస్థితి ఏర్పడింది. అయితే, ఈసారి ఒప్పందంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు బోడోలాండ్ ప్రాదేశిక మండలి (బిటిసి), యునైటెడ్ బోడో పీపుల్స్ ఆర్గనైజేషన్ (యుబిపిఒ), నేషనల్ డెమోక్రాటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడోలాండ్ (ఎన్‌డిఎఫ్‌బి)లోని నాలుగు వర్గాలు సహా ఆల్ బోడో స్టూడెంట్స్ యూనియన్ (ఎబిఎస్‌యు) కూడా భాగస్వాములు కావడం విశేషం. ఈ ఒప్పందంపై ప్రధానమంత్రి హర్షం వ్యక్తం చేస్తూ ''మొత్తం మీద 50 ఏళ్ల నిరీక్షణ తర్వాత బోడో మిత్రులతో ఈ ఒప్పందం నవోదయానికి నాంది పలికింది. ఇది అస్సాం ఐకమత్యాన్ని బలోపేతం చేసి, ప్రగతి దిశగా అడుగు వేయడం ద్వారా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు పరుస్తుంది'' అన్నారు. గతంలో 1993, 2003నాటి పరిష్కారాలతో సంతృప్తి చెందని బోడోలు మరిన్ని అధికారాల కోసం నిరంతరం డిమాండ్ చేస్తూ వచ్చారు. ఎట్టకేలకు వారి డిమాండ్లకు అనుగుణంగా నేడు సమగ్ర, తుది పరిష్కారం సాధ్యమైంది. ఈ ఒప్పందంతో సుమారు 1,615 మంది సాయుధ తిరుగుబాటుదారులు హింసకు స్వస్తి చెప్పి ప్రధాన జనజీవన స్రవంతిలో పునఃప్రవేశించారు. ఈ ఒప్పందంలో భాగంగా బోడో ప్రాంతాల్లో నిర్దిష్ట అభివృద్ధి పథకాలు చేపట్టేందుకు వీలుగా మూడేళ్ల కాలంలో ప్రత్యేక ప్రగతి ప్యాకేజీ కింద కేంద్ర ప్రభుత్వం రూ.1,500 కోట్లు కేటాయిస్తుంది.

పరిష్కారం

అర్ధ శతాబ్దపు

బోడో సంక్షోభానికి స్వస్తి పలుకుతూ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా బోడోల ప్రతినిధులు అటు భారత ప్రభుత్వం, ఇటు అస్సాం రాష్ట్ర ప్రభుత్వంతో 2020 జనవరిలో చారిత్రక ఒప్పందంపై సంతకాలు చేశారు. దీనికి అనుగుణంగా ఒప్పందంపై సంతకాలకు ముందుగానే బోడోలాండ్ ప్రాదేశిక మండలి పేరు కాస్తా ''బోడోలాండ్ ప్రాదేశిక ప్రాంతం'' (బిటిఆర్)గా మార్చబడింది. ఈ పరిణామంతో బిటిఆర్ కు మరిన్ని హక్కులు దఖలుపడ్డాయి. అంతేకాకుండా అనేక కొత్త జిల్లాల్లో వారి సీట్ల సంఖ్య 40 నుంచి 60కి పెరిగింది. ఈ ఒప్పందంలో భాగంగా 2020 జనవరి 30న 1,615 మంది తిరుగుబాటుదారులు ప్రభుత్వానికి లొంగిపోయారు. అలాగే బోడో ఉద్యమంలో హింసవల్ల ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం కూడా ప్రకటించింది.

ఏమిటీ బోడో ఒప్పందం

ప్రత్యేక బోడోలాండ్ డిమాండుతో 1972లో ఆల్ బోడో స్టూడెంట్స్ యూనియన్ (ఎబిఎస్‌యు) ఒక ఉద్యమాన్ని ప్రారంభించింది. అదేవిధంగా 1974లో అస్సాం మైదాన గిరిజన మండలి (పిటిసిఎ) కూడా బోడోలకు ప్రత్యేక రాష్ట్రం డిమాండును ముందుకు తెచ్చింది. ఆ తర్వాత సదరు సంస్థలు గతంలో పలుమార్లు హింసాత్మక చర్యలకు, బంద్ తదితర చర్యలకు పాల్పడ్డాయి. ఇక 1991 తర్వాత హింస, తిరుగుబాట్ల ఫలితంగా ఆయా సంస్థల శ్రేణులతోపాటు భద్రత సిబ్బంది, సామాన్య పౌరులు పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. ■

ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం

అత్యంత విజయవంతమైన కేంద్ర ప్రభుత్వ పథకాల్లో 'స్టార్టప్ ఇండియా' ఒకటి కాగా, 50,000కు పైగా అంకుర సంస్థలు ఉద్భవించి లక్షలాది ఉపాధి అవకాశాల సృష్టి ద్వారా అత్యద్భుత ఫలితాలిచ్చాయి. అలాగే దేశ ఆర్థిక వ్యవస్థ స్థితితోపాటు ప్రజల జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2015 ఆగస్టు 15న ఎర్రకోట బురుజుల నుంచి స్టార్టప్ ఇండియా పథకాన్ని ప్రకటించినప్పుడు దేశం మొత్తం ముక్తకంఠంతో మద్దతు పలికింది. తదనుగుణంగా 2016 జనవరి 16న ఈ పథకానికి శ్రీకారం చుట్టిన తర్వాత కేవలం నాలుగేళ్లలోనే 50,000కు పైగా అంకుర సంస్థలు గల ప్రపంచంలోని అతిపెద్ద దేశాల జాబితాలో భారత్ నేడు స్థానం సంపాదించింది. భవిష్యత్ వాణిజ్య సవాళ్లను ఎదుర్కొనేలా యువ పారిశ్రామికవేత్తలను సంసిద్ధం చేయడమేగాక యువతకు తగినన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడానికీ ఈ పథకం ఎంతగానో తోడ్పడింది.

అంకుర సంస్థలు ప్రణాళికను ప్రకటించిన సందర్భంగా "అంకుర సంస్థల సంఖ్య రీత్యా భారతదేశాన్ని మనం అగ్రస్థానానికి తీసుకెళ్లాలి. నవ పారిశ్రామికవేత్తలకు బ్యాంకులు సులభ రుణాలిస్తాయి. ఆ దిశగా అణగారిన వర్గాల కోసం దేశవ్యాప్తంగాగల 1.25 లక్షల బ్యాంకు శాఖలు ప్రత్యేక పథకాలను రూపొందిస్తాయి. మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించగల అంకుర సంస్థల ప్రాజెక్టులకు మరింత సహాయం సమకూర్చబడుతుంది" అని ప్రధానమంత్రి చెప్పారు.

ఈ ప్రతిష్టాత్మక పథకం ద్వారా దేశంలో సుస్థిర ఆర్థిక వృద్ధికి దోహదం చేసి, పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలను కల్పించగలిగే సరికొత్త ఆవిష్కరణలు, అంకుర సంస్థలతో కూడిన బలమైన పర్యావరణం సృష్టించాలని ప్రభుత్వం లక్ష్య నిర్దేశం చేసుకుంది.

భారత్‌ను ఉద్యోగార్థుల దేశంగా కాకుండా, ఉద్యోగ సృష్టికర్తల దేశంగా

"అంకుర సంస్థలు, సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న ఆవిష్కరణలు భారతదేశ పరివర్తనకు ఉత్తేజకర, సమర్థ సాధనాలుగా నేను పరిగణిస్తున్నాను"

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

ఇన్వెస్ట్ ఇండియా ట్వీట్ ప్రకారం... నిత్యం దాదాపు 26 అంకుర సంస్థలకు డిపిఐఐటి గుర్తింపు లభిస్తోంది

2016 జనవరి, ఫిబ్రవరి నెలల మధ్యకాలంలో **28,970** అంకుర సంస్థలకు గుర్తింపు లభించింది



3.3 లక్షల ఉద్యోగాల సృష్టి
(26,952 అంకుర సంస్థల నివేదిక ప్రకారం)

అంకుర సంస్థగా వర్గీకరణకు ప్రాతిపదిక...

- భారతదేశంలో అదొక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా స్థాపించబడినది లేదా భాగస్వామ్య సంస్థ లేదా పరిమిత బాధ్యతగల భాగస్వామ్య సంస్థగా నమోదైనదిగా ఉండాలి
- స్థాపించిన/నమోదైన తేదీ నుంచి 10 సంవత్సరాలదాకా అంకుర సంస్థగా గుర్తిస్తారు
- స్థాపించిన/నమోదైన తేదీ నుంచి ఏదైనా ఆర్థిక సంవత్సరంలో దాని వార్షిక వ్యాపార పరిమాణం రూ.100 కోట్లకు మించకుండా ఉండాలి
- సదరు సంస్థ వినూత్న ఆవిష్కరణలు లేదా వస్తువులు/ప్రక్రియలు/సేవలకు సంబంధించి అభివృద్ధి, మెరుగుదల దిశగా కృషి చేస్తున్నదై ఉండాలి.. లేదా ఉద్యోగావకాశాలు లేక సంపద సృష్టిలో అత్యున్నత సామర్థ్యంతో ఎదుగుదలకు వీలున్న వ్యాపార నమూనాగా ఉండాలి.

గమనించాల్సిన ముఖ్యాంశాలు

- అయితే, ఇప్పటికే ఉనికిలోగల ఏదైనా సంస్థ విభజన లేదా వ్యాపార పునర్నిర్మాణం ద్వారా ఏర్పడిన కొత్త సంస్థను ప్రభుత్వం అంకుర సంస్థగా పరిగణించదు.
- అంతేకాకుండా, స్టార్టప్ ఇండియా పోర్టల్ ద్వారా నమోదైన అన్ని అంకుర సంస్థలకు సంబంధిత ప్రయోజనాలు పొందగల అర్హత లభించదు. ఆ మేరకు మేథో సంపత్తి సేవలు, ప్రభుత్వ కొనుగోలు నిబంధనల్లో సడలింపు, కంపెనీ మూసివేత సౌలభ్యం వగైరా పథకాల లబ్ధి పొందడానికి సదరు సంస్థలు డిపిఐఐటి కి ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది

విజయగాథలు

భారత బాలల కోసం భారతీయ యాప్

కుతుకి: భరత్-స్నేహ దంపతులు ప్రారంభించిన 'కుతుకి' యాప్ 'మేడ్ ఇన్ ఇండియా'కు నిజమైన ఉదాహరణ. భారతదేశ బాలలకు తరుణదశలో విద్యాభ్యాసానికి తగిన సారాంశాన్ని ఈ యాప్ సమకూరుస్తుంది. దీని ప్రత్యేకత ఏమిటంటే ఇది నూటికి నూరు శాతం భారతీయం మాత్రమేగాక, ప్రత్యేకంగా భారత బాలల కోసమే ఉద్దేశించబడింది. పిల్లలు సరికొత్తగా నేర్చుకోవడానికి వీలుగా అంత్యప్రాసల పద్యాలు, కథలు, కదిలే బొమ్మల నుంచి చిత్రసహిత ఉదాహరణలదాకా ఇందులో లభ్యమవుతాయి. ప్రభుత్వం నిర్వహించిన 'ఆత్మనిర్భర్ భారత్ యాప్' ఆవిష్కరణల పోటీ 'ఈ-లెర్నింగ్' విభాగంలో విజేతగా నిలవడంతో ఈ యాప్ విశేష ప్రాచుర్యంలోకి వచ్చింది. సాక్షాత్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ యాప్ చూసి ఎంతో ముగ్ధులై- 2020 ఆగస్టు 30నాటి తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో దీన్నిగురించి ప్రస్తావించడం విశేషం.

మార్పులన్న ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా ఈ వినూత్న పథకం ప్రారంభమైన నాటి నుంచి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. 'అంతర్గత వాణిజ్యం-పరిశ్రమల ప్రోత్సాహక విభాగం' (డిపిఐఐటి) పర్యవేక్షణలోని స్టార్టప్ ప్రత్యేక బృందం ఈ కార్యక్రమాలన్నిటినీ నిర్వహిస్తూ సంబంధిత వ్యవహారాలను నివేదిస్తూంటుంది. స్టార్టప్ ఇండియా కింద అంకుర సంస్థలు గుర్తింపు పొందే దిశగా ఈ కార్యక్రమాలు అంకుర సంస్థల సంస్కృతికి ఉత్ప్రేరకాలుగా నిలుస్తున్నాయి. తదనుగుణంగా అనేకమంది పారిశ్రామికవేత్తలు స్వదేశంలో తమ సొంత వ్యాపారాన్ని ప్రారంభించడం ద్వారా ప్రయోజనాలు పొందుతున్నారు.

అదే సమయంలో వాటి ఎదుగుదలకు సానుకూల పర్యావరణ కల్పన ద్వారా ఈ పథకం ఒక వరంగా మారిందని నేడు నిరూపితమైంది. దీనివల్ల దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో భారీగా అంకుర సంస్థలు ఏర్పాటయ్యాయి. సంఖ్య రీత్యా 10 రకాల అంకుర సంస్థలు అగ్రస్థానంలో ఉండగా- 'ఐటీ సేవలు, ఆరోగ్య సంరక్షణ, జీవ శాస్త్రాలు, విద్య, వృత్తినైపుణ్యం, వాణిజ్య సేవలు, ఆహార-పానీయాలు,

ఆయుర్వేదం ద్వారా విజయం

నాడీ తరంగిణి: ఇది ఆయుర్వేద మూలాలు గల ఆరోగ్య సంరక్షణ ఆధారిత అంకుర సంస్థ. ఐఐటి పట్టభద్రులైన డాక్టర్ అనిరుద్ధ జోషి దీన్ని స్థాపించారు. 'నాడీ తరంగిణి' పేరిట ఆయన సృష్టించిన ఉపకరణం వ్యక్తి అంతర్గత ఆరోగ్య సమాచారాన్ని పసిగట్టి, విశ్లేషించగలదు. నవీనకాల 'నాడీ పరీక్ష' విధానంలో నాడీ తరంగిణిని హార్డ్ వేర్, కృత్రిమ మేధ ఆధారిత సహజ జ్ఞాన సాఫ్ట్ వేర్‌ల సంపూర్ణ సమాహారంగా పేర్కొనవచ్చు. మణికట్టుమీద వాత, పిత్త, కఫ స్థానాల్లో మూడు ఒత్తిడి సెన్సర్లను ఉపయోగిస్తూ వైద్యుడు తన చేతితో నాడిని పరీక్షించే పద్ధతిని ఈ ఉపకరణం అనుకరిస్తుంది. అనేక బాలారిష్టాలు ఎదురైనప్పటికీ ప్రభుత్వం నుంచి ఈ ఉపకరణానికి గుర్తింపు లభించడంతో ఇది ముందుకు దూసుకెళ్లే మార్గం సుగమమైంది. నేడు అత్యంత విజయవంతమైన అంకుర సంస్థగా నిలవడంతోపాటు ఐటిలో విశేష రాణింపుపై కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖ ప్రదానం చేసే రజత పతకం సహా 'లెక్సస్ డిజైన్ అవార్డు-2019' (జ్యూరీ ఎంపిక)ని కూడా కైవసం చేసుకుంది.

గుర్తింపు పొందిన అంకుర సంస్థలకు లభించే ప్రయోజనాలు

- స్వీయ ధ్రువీకరణ: మూడు పర్యావరణ, ఆరు కార్మిక చట్టాల కింద స్వీయ ధ్రువీకరణ, నిబంధనల పాటింపు
- పన్ను మినహాయింపు: వరుసగా మూడేళ్లు ఆదాయపు పన్ను మినహాయింపు; సముచిత విపణి విలువను మించిన మూలధనం, పెట్టుబడులపై మినహాయింపు
- మూసివేత సౌలభ్యం: ఆర్థిక అశక్తత-దివాలా స్మృతి-2016 కింద 90 రోజులలో మూసివేసే వెసులుబాటు
- అంకుర సంస్థ పేటెంట్ దరఖాస్తు/ఐపిఆర్ రక్షణ: పేటెంట్ల దాఖలుపై 80 శాతం రాయితీతో పేటెంట్ దరఖాస్తుల సత్వర పరిశీలన
- ప్రభుత్వ కొనుగోళ్ల నిబంధనల్లో సౌలభ్యం: ధరావతు సొమ్ము చెల్లింపు, వార్షిక వ్యాపార పరిమాణం, ప్రభుత్వ టెండర్లకు అనుభవం తదితర నిబంధనల నుంచి మినహాయింపు.
- సిఐడిబిఐ నిధులకు నిధి: ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధుల ద్వారా అంకుర సంస్థల్లో పెట్టుబడులకు నిధులు

వ్యవసాయం, ఆర్థిక సాంకేతికత లేదా ఫిన్ టెక్, హరిత సాంకేతికత, సాంకేతిక హార్డ్ వేర్, పునరుపయోగ ఇంధనం' వగైరాలు ఈ జాబితాలో ఉన్నాయి. స్టార్టప్ ఇండియా పోర్టల్ గణాంకాల ప్రకారం... స్టార్టప్ ఇండియా కూడలి (హబ్) లో ఇప్పటిదాకా 4,47,343 అంకుర సంస్థలు నమోదయ్యాయి. అంకుర సంస్థల పర్యావరణంలోని భాగస్వాముల పరస్పర సంప్రదింపులకు అత్యంత గతిశీల వాతావరణం గల ఏకైక వేదికగా ఈ కూడలి ఉపయోగపడుతుంది. ఈ నేపథ్యంలో సుమారు 38,756 అంకుర సంస్థలకు డిపిఐఐటి గుర్తింపు లభించింది. అలాగే 264 సంస్థలకు సిఐడిబిఐ నిధులు సమకూర్చగా, 221 అంకుర సంస్థలు పన్ను మినహాయింపు ప్రయోజనం పొందాయి. అంకుర భారతం అమలు కింద దేశవ్యాప్తంగా ఆవిష్కరణలు, వ్యవస్థాపన సంస్కృతిని ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం 'అటల్ ఇన్నొవేషన్ మిషన్' (ఎయిమ్-ఎఐఎం)ను ప్రారంభించింది. ఇందులో 'స్వయం ఉపాధి-ప్రతిభా వినియోగం' (ఎస్ఇటియు-సేతు) కార్యక్రమాలు అంతర్భాగంగా ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయి ఆవిష్కరణ కూడళ్లు, భారీ సవాళ్లు, అంకుర వ్యాపారాలు, ఇతర స్వయం ఉపాధి- ప్రత్యేకించి సాంకేతిక పరిజ్ఞాన చోదక కార్యకలాపాలు తదితరాలను ప్రోత్సహించే వేదికగానూ ఇది ఉపయోగపడగలదు.

ఇక అటల్ టింకరింగ్ లేబొరేటరీల కార్యక్రమం కింద ఇప్పటిదాకా దేశంలోని 14,916 పాఠశాలలు ఎంపికయ్యాయి. వీటిలో రూ.12 లక్షల వంతున నిధులు అందుకున్న 4,875 స్కూళ్లు ప్రస్తుతం ఆ దిశగా కృషి చేస్తున్నాయి. అలాగే 'ఎఐఎమ్' కింద ఆర్థిక మద్దతు ఇవ్వడం కోసం దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 86 ఇంక్యుబేటర్లలో 68కి మొత్తం రూ. 201 కోట్ల మేర నిధులు పంపిణీ అయ్యాయి. అటల్ ఇంక్యుబేషన్ కేంద్రాల్లో గడచిన మూడేళ్ల వ్యవధిలో 1,250 అంకుర సంస్థలకు శిక్షణ, ప్రోత్సాహం లభించగా, వీటిలో 500 సంస్థలు మహిళల నేతృత్వంలోనివి కావడం గమనార్హం.

అంకుర భారతం పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టినందువల్ల భారత్ ప్రపంచంలోనే విజయవంతమైన అంకుర సంస్థల పర్యావరణంగల మూడో అతిపెద్ద దేశంగా ఆవిర్భవించడమేగాక రూ.వంద కోట్లకు పైగా విలువగల అంకుర సంస్థలుగల మూడో అతిపెద్ద సమాజంగానూ పరిణామం చెందింది. ■

నవ భారత కేంద్రంగా మహిళా శక్తి

***"యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా
యత్రైతాస్తు న పూజ్యంతే సర్వాస్తత్రఫలా: క్రియా:"***

ఎక్కడైతే స్త్రీలను గౌరవిస్తారో, అక్కడ దేవతలు పూజలందుకొంటారు. ఎక్కడ స్త్రీలను గౌరవించరో, అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైనా ఫలించవు. భారత సంస్కృతిలో మహిళను గౌరవించటానికి ఎంత ప్రాధాన్యమున్నదో ఈ శ్లోకాన్నిబట్టే స్పష్టమవుతోంది. మహిళలు జనాభాలో సగమైన సాధికారత పొందకుండా నవ భారత స్వప్నం సాకారం కావటం అసంపూర్ణమే అవుతుంది. మహిళలను సాధికారం చేయాలన్న ఆకాంక్షే ప్రభుత్వ పథకాలను, ఆలోచనలను నడిపే చోదకశక్తి. ఈనాడు మహిళల ప్రభావం విద్య, విజ్ఞానం, రాజకీయం, వ్యాపారం, క్రీడలు తదితర రంగాలన్నిటిలోనూ విస్తరిస్తోంది.

"

ఈ దేశ ప్రధాని ఇక్కడ నిలబడి అభ్యర్థిస్తున్నది ఒక్కటే, ఆడపిల్లల జీవితాలు కాపాడమని. మీ కుటుంబానికీ, దేశానికీ ఆడబిడ్డలు గర్వకారణమని గుర్తించండి. త్వరలోనే మన పాత ఆలోచనావిధానం నుంచి మనం బైటపడటం చూస్తాం. జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగటానికి సాయపడే కొడుకులు, కూతుళ్ళు రెండు రెక్కల్లాంటివాళ్లు. అలా మనం ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే మన మనపిల్లలకు రెక్కలు తొడగాలి. అప్పుడే మన కలలు సాకారమవుతాయి.

"

ఆరేళ్ళకిందట 2015 జనవరి 22న ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ఈ విన్నపం మహిళే కేంద్ర బిందువుగా నవ భారతాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో చేసిన ప్రయత్నం. సమాజాన్ని పట్టిపీడిస్తున్న సంకుచిత రాజకీయపు ఆలోచనా ధోరణి ఏదీ ఇందులో లేదు. మహిళాశక్తి లేని నవభారతమనే భావన అసంపూర్ణం. అందుకే ప్రభుత్వం మహిళల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకొని ఈ లక్ష్యం దిశగా కృషి చేస్తోంది. ఈ కృషి ఫలితంగానే మహిళలు ఈరోజు పురుషులతో భుజం భుజం కలిపి నడవటమేకాదు, ఇంకా మునుముందుకు సాగిపోతున్నారు. అది గణతంత్ర దినోత్సవ కవాతు కావచ్చు, రాఫెల్ లో గగన విన్యాసం కావచ్చు, సరిహద్దుల్లో యుద్ధం కావచ్చు, క్రీడల్లో పతకాలూ, ప్రశంసలూ కావచ్చు, ఉపాధి అవకాశాలద్వారా దేశ స్థూల జాతీయోత్పత్తికి తోడ్పాటు కావచ్చు.. దేశానికి గర్వకారణమవుతున్నారు. సమన అవకాశాలు కల్పిస్తే సుభిక్షమైన, ఉజ్వల జాతిని తీర్చిదిద్దటానికి దోహదం చేయగలమని నిరూపించుకున్నారు. ఈ నేపథ్యంలో 2021 జనవరి 22న దేశం 'బేటీ బచావో, బేటీ పఢావో పథకం' 6వ వార్షికోత్సవం, 24న జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటున్న వేళ ఈ మహిళాశక్తి వెనుక ప్రభుత్వపు మహిళాకేంద్రక సంపూర్ణ ఆలోచనావిధానం ఉందని, అదే అనేక పథకాలకు పునాది అని చెప్పవచ్చు.

సాంప్రదాయాలనే అడ్డుగోడలు ఛేదిస్తూ

మెరుగైన దేశానికి, మెరుగైన రాజనీతికి మహిళాసాధికారత ఎంతో కీలకం. మహిళలు ఉన్నతస్థాయికి ఎదగటానికి ఇదే కారణం. మిలిటరీ, పోలీస్, పారామిలిటరీ దళాలు, రాజకీయాలు లాంటి రంగాల్లో ఎన్నడూ లేనంతగా మహిళా ప్రాతినిధ్యం ఉండటం చూస్తే కచ్చితంగా మెరుగైన భారత్ దిశగా వడివడిగా వేస్తున్న అడుగులను గమనించవచ్చు. 2016 జనవరిలో ప్రభుత్వం సిఆర్పిఎఫ్, సిఐఎస్ఎఫ్ కాన్ స్టేబుల్ పోస్టులలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రకటించింది. పోలీసు దళాల్లో మహిళా ప్రాతినిధ్యం పెంచటానికి, మరింత మహిళానుకూలంగా మార్చటానికి ఇదొక విశిష్టమైన చర్య. 2019 సార్వత్రిక ఎన్నికలలో ఎన్నడూ లేనంత అత్యధిక సంఖ్యలో 78 మంది మహిళా ఎంపీలు ఎన్నికయ్యారు. పంచాయితీరాజ్ సంస్థలలో ఇప్పటికే 46 శాతం ప్రాతినిధ్యంతో అత్యున్నత స్థాయికి చేరింది.

ఆరోగ్యవంతమైన వనితలు, విలసిల్లే కుటుంబాలు

ఒక పురుషుడు అనారోగ్యం బారిన పడితే మహిళ ఇంటిని, జీవనోపాధిని చూసుకుంటూ రెండు బాధ్యతలూ చేపడుతుంది. కానీ ఒక మహిళ అనారోగ్యం పాలైతే మొత్తం కుటుంబం గందరగోళమవుతుంది. దానికి కారణం సమాజానికి, కుటుంబాలకు మహిళే కేంద్రబిందువు కావటం. 2014 నుంచి ప్రభుత్వం మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యమిచ్చింది. ప్రసూతి అనంతర రక్షణకున్న ప్రాముఖ్యత దృష్ట్యా మాతాశిశు ఆరోగ్యానికి, సంక్షేమానికి 2016 లోప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ప్రారంభించింది.

స్టాండప్ ఇండియా పథకంలో, భారత్ ఉన్నతి

మహిళలు ఆర్థిక భారమనే దురభిప్రాయానికి కాలం చెల్లింది. ప్రభుత్వపు స్టాండప్ ఇండియా పథకం సాయంతో స్టార్టప్ రంగంలో మహిళలు తమకంటూ ఒక స్థానం ఏర్పరచుకున్నారు. ఈ పథకం రూ. 10 లక్షల నుంచి కోటివరకూ రుణ సౌకర్యం కల్పిస్తుంది. 2020 ఏప్రిల్ 30 వరకూ 76,451 మంది మహిళా వ్యాపారులకు రూ.17,000 కోట్ల రుణం మంజూరైంది. సంప్రదాయ అడ్డంకులను ఛేదించుకుంటూ ఎంఎస్ ఎంఇ రంగంలోనూ మహిళలు దూసుకుపోతున్నారు. మహిళలు నడిపే ఎంఎస్ ఎంఇ ల నుంచి కనీస 3 శాతం కొనుగోళ్ళు జరిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ ఈ-మార్కెటింగ్ వేదికమీద దాదాపు 8,000 మంది మహిళలు విజయవంతంగా నమోదు

చేసుకోవటం వల్ల ఇది సాధ్యమైంది. ఇందులో ప్రత్యేకంగా మహిళలకోసం ఉమనియా, స్వయాట్ వంటి ఫీచర్లు చేర్చారు. ''ముద్ర'' పథకం కింద దాదాపు 70 శాతం లబ్ధిదారులు మహిళలే. గ్రామీణ భారతంలో జాతీయ గ్రామీన జీవనోపాధి మిషన్ కింద దాదాపు 66 లక్షల స్వయం సహాయక బృందాలను ప్రోత్సహించారు. దీని ద్వారా జీవనప్రమాణాలు పెంచి పేదరిక నిర్మూలన సాధ్యమైంది. 38.73 కోట్ల జన్ ధన్ యోజన లబ్ధిదారులలో 54 శాతానికి పైగా మహిళలే ఉన్నారు. 32 వేలమంది మహిళా వ్యాపారులు, స్వయం సహాయక బృందాలు, స్వచ్ఛంద సంస్థలు అందించే 7,000 ఉత్పత్తులు, సేవలకు ఈ-మార్కెటింగ్ వేదిక మహిళ ఈ-హాట్ ఊతంగా నిలిచింది.

గెలిచే నైపుణ్యం వాళ్లనుంచి నేర్చుకోవాలి

గ్రీన్ బయోటెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకులు గీతాషోరి యమ్నం, డాక్టర్ అసెమ్ సుందరీ దేవి మణిపూర్ లోని ఇంఫాల్ వాసులు. 2019కి ఎ2 విభాగంలో ఆహారశుద్ధి, వ్యవసాయం, అటవీ సంరక్షణ కింద జాతీయ వ్యవస్థాపకుల పురస్కారం గెలుచుకున్నారు.రాష్ట్రంలో సేంద్రియ ఆధారిత సంస్థను నెలకొల్పాలన్న కలను సాకరం చేసుకోవటానికి ఎంతో కష్టపడ్డారు. జీవ ఎరువులు, జీవ క్రిమిసంహారకాలు, చేపల పెంపకం, పశుగణాభివృద్ధి, పర్యావరణ నిర్వహణ లాంటి అంశాలమీద వారి సంస్థ రైతులకు సలహాలిస్తుంది. 25 మంది మహిళలు స్వావలంబన సాధించేలా వారికి ఉపాధి కల్పించారు.

ఎర్లీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకులు శాలినీ సంతోష్ కుమార్, విజయలక్ష్మినాగరాజ్ మహారాష్ట్రకు చెందినవారు. 2019 జాతీయ వ్యస్థాపకుల పురస్కారం ఎ1 విభాగంలో విజేతలు వారు. శాలిని తన తల్లితో కలిసి ఒక చిన్న గదిలో ఎర్లీ ఫుడ్స్ ప్రారంభించారు. ఆమె ఈపని మొదలుపెట్టినప్పుడు ఏడేళ్ళ పిల్లవాడున్న తల్లి. ఎర్లీ ఫుడ్స్ అనేది ఒక సేంద్రియ ఆహార సంస్థ. ఇది తృణధాన్యాలతో గంజి (గంజి), 25 రకాల ఇతర తినుబండారాలు తయారు చేస్తుంది. ఈ కంపెనీకి నెలకు 15 వేలకు పైగా ఆర్డర్లు వస్తాయి.

గర్భిణులందరికీ ప్రతినెలా 9వ తేదీన ఉచితంగా నాణ్యమైన, సమగ్రమైన ప్రసూతి రక్షణ కల్పించటం ఈ పథకం లక్ష్యం. ఈ పథకం వలన ప్రసూతి మరణాలు గణనీయంగా తగ్గాయి. అధికారిక గణాంకాల ప్రకారం ప్రసూతి మరణాల నిష్పత్తి (ప్రతి లక్ష కాన్పులలో) 2011-13 లో 167 ఉండగా 2015-17 నాటికి 122 కు తగ్గింది . అదే విధంగా శిశు మరణాలు (ప్రతి లక్ష కాన్పులకు) 2013లో 28.3 శాతం ఉండగా 2018 నాటికి 22.7 శాతానికి తగ్గింది. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన కింద 1.82 కోట్లకు పైగా మహిళలు లబ్ధిపొందారు. గర్భిణులకు వృత్తినిపుణుల సేవలు అందాల్సిన అవసరాన్ని అర్థం చేసుకొని సురక్షిత్ మాతృత్వ ఆశ్వాసన్, మిషన్ ఇంద్రధనుష్, పోషణ్ అభియాన్, మహిళలకు సకాలంలో మందులిచ్చి మార్గదర్శనం చేస్తూ మెరుగైన మాతృత్వ ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడే ఖిల్ కారీ లాంటి అనేక పథకాలు ఉన్నాయి.

ఆర్థిక, సామాజిక సాధికారత దిశగా కొత్త చర్యలు

ముద్ర పథకం కింద మహిళలకు రూ. 50 వేల నుంచి 10 లక్షల దాకా రుణం ఇచ్చారు. ఈ పథకం లబ్ధిదారుల్లో

70

శాతం మంది మహిళలే.

- మహిళల్లో స్వావలంబనను ప్రోత్సహించటానికి 6.60 కోట్లమందిని స్వయం సహాయక బృందాలతో అనుసంధానం చేశారు.
- ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన కింద 22 కోట్లకు పైగా మహిళల ఖాతాలు తెరిచారు. కరోనా సమయంలో మూడు వాయిదాల్లో రూ.500 చొప్పున ఈ ఖాతాల్లో జమచేశారు.
- స్టాండప్ ఇండియా పథకం కింద వ్యాపారం ప్రారంభించేమహిళకు ప్రతి బ్యాంక్ శాఖా రూ. 10 లక్షల నుంచి కోటి వరకు కనీసం ఒక రుణంఇవ్వటం తప్పనిసరి చేశారు.
- ప్రభుత్వపు సుకన్య సమృద్ధి ఖాతా పథకం ద్వారా ఆడపిల్లల భవిష్యత్తు సురక్షితం చేశారు. ఈ పథకం కింద 0-10 ఏళ్ల మధ్య ఉన్న బాలికల పేర్లతో పోస్టాఫీసు ఖాతాలు తెరుస్తారు. ఈ డిపాజిట్ల మీద 8.1శాతం వడ్డీ ఇస్తారు.

26.75

లక్షల మంది మహిళలకు 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన' కింద శిక్షణ ఇచ్చారు. ఐటిఐ లలో చేరే మహిళలలో 97% పెరుగుదల నమోదైంది.

మూడు సాయుధ దళాలలోనూ పోరాట విభాగాలలో మొదటి సారిగా మహిళలను అనుమతించారు. సిఆర్పీఎఫ్, సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ పోస్టుల్లో 33శాతం మహిళలకు రిజర్వ్ చేశారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో మహిళలకు ప్రాధాన్యం ఇస్తారు. పాస్ పోర్టులు జారీచేసే ప్రక్రియలో ఒంటరి తల్లులకు మినహాయింపులు కూడా ఇచ్చారు.

పిఎం ఉజ్వల – మహిళలకు వరం

వంటచెరకుతో వంటచేయటం మహిళల ఆరోగ్యానికి చేటు మాత్రమే కాదు, పర్యావరణానికి విఘాతం కూడా. ఉజ్వల పథకం మహిళలకు వరంగా మారింది. ఐదేళ్ల కిందట కేవలం 55% ఇళ్లకు మాత్రమే వంట గ్యాస్ కనెక్షన్ ఉండేది. కానీ ఇప్పుడు ఈ సంఖ్య 98 శాతానికి చేరింది. దాదాపు 8 కోట్ల ఇళ్లకి కొత్తగా గ్యాస్ కనెక్షన్ వచ్చింది. ఈ సంఖ్యను 10 కోట్లకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలప్రకారం బొగ్గు లేదా వంటచెరకుతో వంట చేయటం భారత్ లో 10 లక్షలపైగా మరణాలకు దారితీస్తున్నది.

క్రీడల నుంచి వైజ్ఞానిక శాస్త్రం దాకా దేశానికి గర్వకారణమై

క్రీడా రంగం కావచ్చు, వైజ్ఞానిక రంగం కావచ్చు... మహిళలు తమ స్థానాన్ని చాటుకుంటున్నారు. ప్రతి రంగంలోనూ

కూతుళ్ళంటే పెరుగుతున్న ప్రేమ

బ్రహ్మ జీవాన్ని సృష్టించినప్పుడు ఆయన దేహం నుంచి మనువు, శతరూప జన్మించారు. ఆ తరువాత వారి కలయిక వల్ల ఐదుగురు పిల్లలు పుట్టారు.వారిలో ముగ్గురు కూతుళ్ళు, ఇద్దరు కుమారులు. కూతుళ్లకు ఆకృతి, దేవహుతి, ప్రసూతి అని పేర్లు పెట్టారు. కొడుకుల పేర్లు ఉత్థానపాదుడు, ప్రియవ్రతుడు. ఈ ఐదుగురూ ప్రపంచానికి తొలి బిడ్డలు. తొలి ఐదుగురు పిల్లల్లో మొదటివారు ఆడపిల్లలన్నది గమనార్హం. అంటే ప్రకృతి, దైవం కూడా ఆడపిల్లలకే తొలిప్రాధాన్యమిచ్చాయి. దైవం ఎప్పుడూ ఆడ, మగ పిల్లల మధ్య తేడా చూపలేదు. వివక్ష కేవలం మానవ సృష్టే. అందుకే చదువుకున్న సమాజం ఇప్పుడు ఈ తేడాలని విచ్ఛిన్నం చేస్తోంది. సమాజంలో భ్రూణ హత్యలు, పుట్టిన ఆడబిడ్డలను చంపటం లేదా వదిలేయటం లాంటి అనేక దురాచారాలను గమనించాక సమాజంలోని కొన్ని వర్గాలలో స్పృహ పెరిగింది. అందుకే కొన్ని జంటలు ఇప్పుడు ఆదపిల్లలను దత్తత తీసుకుంటూ కొత్త ప్రమాణాలకు బీజం వేస్తున్నాయి. వడోదర లోని ఒక హోటల్ మేనేజర్ వివేక్ (పేరు మార్చాం)ది సరైన పద్ధతేనంటారు. దత్తత తీసుకునేటప్పుడు తను స్వయంగా ఆడపిల్ల వైపు మొగ్గు చూపారు. మహిళాశిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ పరిధిలోని సెంట్రల్ అడాప్షన్ రిసోర్సెస్ అథారిటీ సమాచారం ప్రకారం చూస్తే ప్రజల ఆలోచనావిధానంలో వచ్చిన పెనుమార్పు అర్ధమవుతుంది. కారా (CARA) సమాచారం ప్రకారం 2015-16 లో భారత జంటలు మొత్తం 3011 మంది పిల్లలను దత్తత తీసుకోగా వారిలో మగపిల్లలు 1156 మంది, ఆడపిల్లలు 1885 మంది. 2018-19 నుంచి ఈ సంఖ్య క్రమంగా పెరుగుతోంది.

భారతీయ జంటలు

సంవత్సరం	దత్తతల సంఖ్య	మగపిల్లలు	ఆడపిల్లలు
2015-16	3,011	1,156	1,855
2016-17	3,788	1,443	2,345
2017-18	3,823	1,483	2,340
2018-19	4,027	1,629	2,398
2019-20	3,745	1,558	2,187
2020-21	2,285	954	1,331

(డిసెంబర్ దాకా)

లింగపరమైన సమానత్వానికి ఉషోదయం కనబడుతోంది. క్రీడారంగంలో ప్రభుత్వం ప్రాథమిక మౌలిక వసతులు కల్పించటం ద్వారా కొత్త ప్రతిభకు అవకాశమిస్తోంది.

మహిళలు సారథ్య పాత్ర పోషిస్తున్న మరో రంగం శాస్త్ర సాంకేతిక విజ్ఞానం. శాస్త్రీయ అభ్యసనానికి, నవకల్పనలకు దారితీసేలా పదహారు మహిళా టెక్నాలజీ పార్కులు ఏర్పాటయ్యాయి. మరోవైపు కిరణ్ ఫెలోషిప్స్ ద్వారా మహిళా శాస్త్రవేత్తలు అవరోధాలు అధిగమించగలుగుతున్నారు.

భద్రమైన, సురక్షితమైన మహిళలతో శక్తిమంతమైన దేశం సాధ్యం

మహిళ భద్రతకు హామీ ఇవ్వటం వారి సుసంపన్నతకు కీలకం. ఆ కోణంలో ప్రభుత్వం ఏ అవకాశాన్నీ వదులుకోలేదు. మహిళలపట్ల నేరాలకు కఠినమైన శిక్షలు విధించేలా చూడాలని ఎంతోకాలంగా సమాజంలోని వివిధ వర్గాలనుంచి ఎంతో కాలంగా డిమాండ్ ఉంది. ఈ దిశలో పార్లమెంట్ భారత శిక్షాస్మృతికి సవరణలు చేస్తూ ఆమోదించింది. దీనివలన 12 ఏళ్లలోపు బాలిక మీద అత్యాచారం జరిపితే మరణ శిక్ష విధించటానికి అవకాశం ఉంటుంది. 16 ఏళ్లలోపు బాలిక మీద అత్యాచారానికి

బేటీ బచావో, బేటీ పఢావో పథకం

బేటీ బచావో, బేటీ పఢావో పథకం వలన లింగ నిష్పత్తిలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. 2014-15 లో అఖిలభారత లింగ నిష్పత్తి 1000 మంది బాలురకు 918 మంది బాలికలు కాగా 2019-20 నాటికి 934 కు పెరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ తన #SelfieWithDaughter, #BharatKiLaxmi ప్రచారాల ద్వారా సమాజంలో దశాబ్దాల తరబడి పాతుకుపోయిన దృక్పథాన్ని మార్చగలిగారు.

2014-15 లో 92.10 శాతం మాత్రమే టాయిలెట్స్ అందుబాటులో ఉండగా 2018-19 నాటికి

95.06

శాతం అందుబాటులోకి వచ్చాయి. దీనివల్ల బడిమానేసే పిల్లలు తగ్గారు.

మూలం: విద్యా మంత్రిత్వశాఖ

- బేటీ పఢావో కార్యక్రమం కింద 19.72 లక్షల మంది ఆడపిల్లలకు ప్రోత్సాహకాలు అందించారు. మైనారిటీ వర్గాలకు చెందిన 1.5 కోట్ల మంది ఆడ పిల్లలకు 2,315 కోట్ల మేరకు ఉపకారవేతనాలిచ్చారు.
- బేటీ బచావో, బేటీ పఢావో పథకం ప్రారంభించాక చదువులో అన్ని స్థాయిలలో బాలికల ప్రవేశాలు పెరిగాయి.
- ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ ఆడపిల్లలకు స్వీయ రక్షణలో శిక్షణ ఇస్తున్నారు.

మొత్తం

405

బహుళరంగ జిల్లాలలో

282

జిల్లాలు 2014-15 నుంచి 2019-20 దాకా ఎస్ ఆర్ బి లో మెరుగుదల చూపాయి

నిర్భయ నిధి కింద ప్రభుత్వం రూ, 5,600 కోట్ల విలువచేసే ప్రాజెక్టులను ఆమోదించింది. పోలీస్ స్టేషన్లలో మహిళల హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు, పటిష్టత కోసం రూ. 100 కోట్లు కేటాయించింది.

ఆర్థికంగా ఆడపిల్లలను కలుపుకుపోవటానికి వీలుగా సుకన్య సమృద్ధి ఖాతా పథకం ప్రారంభమైంది. ఈ పథకం కింద ఇప్పటిదాకా 1.56 కోట్ల బాంకు ఖాతాల్లో రూ.47,694 కోట్లు డిపాజిట్ చేశారు.

విధించే శిక్షను కూడా 10 ఏళ్లనుంచి 20 ఏళ్లకు పెంచారు. సత్వర న్యాయం అందేలా చూడటానికి అలాంటి హేయమైన నేరాల్లో దర్యాప్తు, విచారణ కూడా రెండు నెలల్లో పూర్తి కావాలని చట్టం చెబుతోంది.

విచారణ వేగంగా జరగటం వలన బాధితురాలికి, ఆమె కుటుంబానికి, సాక్షులకు రక్షణ కల్పించటం సాధ్యమవుతుంది. హింస బారినపడిన మహిళలకోసం ప్రభుత్వం సార్వత్రిక హెల్ప్ లైన్ నెంబర్ 181 ఏర్పాటు చేయటంతోబాటు, ప్రభుత్వ, ప్రైవేట్ పని ప్రదేశాలలో షి-బాక్స్ ఏర్పాటు చేసింది.

గృహ హింస బాధితుల ఫిర్యాదుల పరిష్కారం కోసం వన్ స్టాప్ సెంటర్స్ (ఒ ఎస్ సి లు) ఏర్పాటయ్యాయి. 2020 డిసెంబర్ దాకా 730 జిల్లాల్లో 733 కేంద్రాలకు అమోదం లభించింది. వీటిలో 700 కేంద్రాలలో 3 లక్షలమంది మహిళలకు సహాయం అందింది.

నిర్భయ నిధిని వినియోగించుకుంటూ, 1023 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయబడ్డాయి. పోలీస్ స్టేషన్లలో మహిళల

హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు, పటిష్టత కోసం రూ. 100 కోట్లు కేటాయించబడింది. హిమ్మత్ మొబైల్ యాప్ కోసం రూ.16.23 కోట్లు కేటాయించగా అది మహిళలకూ, పోలీసులకూ మధ్య అనుసంధానంగా పని చేస్తుంది.

మహిళలు, బాలికల అక్రమ రవాణా లాంటి తీవ్రమైన సమస్యకు పరిష్కారంగా అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించింది. ఇది రకరకాల అక్రమరవాణాను గుర్తించి సత్వర న్యాయం అందేందుకు దోహదం చేస్తుంది. బలవంతపు పని, వ్యభిచారం, లైంగిక దోపిడీ, బలవంతపు వివాహం తదితర అంశాలను, వాటికి విధించే శిక్షలు ఇందులో పొందుపరచారు.

చదువుకున్న మహిళ: బలమైన సమాజానికి పునాది

'ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు'. ఈ నానుడిని గుర్తించిన ప్రభుత్వం ఈ దిశలో అడుగులేసింది. బాలికలు చదువులు మధ్యలోనే ఆపేయటానికి కారణాలు లోతుగా అన్వేషించింది. తగిన మరుగుదొడ్ల సౌకర్యాలు లేకపోవటం, ఆడపిల్లలు ఆర్థికంగా భారమనే అభిప్రాయం ఉండటం ఇలా చదువులు నిలిపివేయటానికి కారణాలని తేలింది. అందుకే ప్రధానమంత్రి ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ స్వచ్ఛ భారత్ మిషన్ ను ప్రకటించారు. ఇది పాఠశాలల్లో బాలికల కోసం 4.17 లక్షల మరుగుదొడ్లు, గ్రామీణ ప్రాంతాల్లో 10.29 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణానికి దారితీసింది. దీనివల్ల బడిమానేసే వాళ్ళ శాతం తగ్గింది. పాఠశాలల్లో చేరే బాలికల శాతం 94.23 కాగా, బాలుర శాతం 89.28 అయింది. సుకన్య సమృద్ధి యోజన, బాలికలు ఇతర ఉపకారవేతన పథకాల వలన బాలికలు ఆర్థిక భారమనే దురభిప్రాయాన్ని అధిగమించగలిగారు. సాంకేతిక విద్యారంగంలో కూడా బాలికలు ముందుకొస్తున్నారు. 2014 తో పోల్చుకుంటే ఐటిఐ లలో ప్రవేశాలు రెట్టింపయ్యాయి. ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం 2011 లో దాదాపు 59% బాలికలు (15 ఏళ్ళు పైబడ్డ) చదువుకున్నవారు ఉంగా 2018 లో అది 66% అయింది.

మహిళల గౌరవానికి ప్రచారోద్యమం

ఇంటింటా మరుగుదొడ్ల నిర్మాణంకేవలం పరిశుభ్రతకు సంబంధించిన అంశం మాత్రమే కాదు, మహిళల గౌరవాన్ని కాపాడటం కూడా. ఈ రోజు దాదాపు 6 లక్షలకు పైగా గ్రామాలు బహిరంగ మలమూత్ర విసర్జనకు దూరమయ్యాయి. గౌరవం కేవలం మరుగుదొడ్ల వల్ల రాదు, ఇళ్ల యాజమాన్యాన్ని కల్పించటం వల్ల వస్తుంది. అందుకే సమాజంలో మహిళా సాధికారత పెంచే దిశలోపిఎం ఆవాస్ యోజన కింద ఇళ్ళు

కొత్త చట్టాలతో భద్రతకు హామీ



- 12 ఏళ్ళలోపు బాలికమీద అత్యాచారానికి పాల్పడితే మరణ శిక్ష; విచారణ రెండు నెలల్లో పూర్తిచేసేలా నిబంధనలు
- ట్రిపుల్ తలాక్ విధానాన్ని ఆపేందుకు చట్టపరమైన నిబంధనలు. హజ్ పాటించే మహిళలకు తప్పనిసరి మెహ్రమ్ (పురుష సంరక్షణ) నిబంధన తొలగింపు
- మహిళలమీద నేరాలకు పాల్పడే వారిని గుర్తించటానికి జాతీయ సమాచార నిధి సిద్ధం చేయటం. అలాంటి కేసుల విచారణకు దేశవ్యాప్తంగా 1023 ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు చురుగ్గా సాగుతోంది.
- దేశంలోని ప్రతి పోలీస్ స్టేషన్ లో ఒక మహిళా హెల్ప్ డెస్క్ ఏర్పాటు. 700 కు పైగా వన్ స్టాప్ సెంటర్లు ప్రారంభమయ్యాయి. ఉద్యోగం చేసే మహిళలకోసం చట్టాల్లో ముఖ్యమైన మార్పులు చేశారు.

350 కి పైగా పథకాలు ఒకేచోట అందుబాటులో ఉంచే లక్ష్యంతో మహిళలకోసం రూపొందించిన "నారి" పోర్టల్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించాయి.

ఇవ్వటం మీద ప్రభుత్వం దృష్టి పెట్టింది. గ్రామీణ భారతంలో కేవలం మహిళల పేరు మీదనే 38 లక్షల ఇళ్ళు మంజూరు చేశారు. మరో 55.7 లక్షల ఇళ్ళు భార్యాభర్తల ఉమ్మడి పేర్ల మీద ఇచ్చారు. ట్రిపుల్ తలాక్ పద్ధతిలో తక్షణం విడాకులిచ్చే పాతకాలపు ఆచారాన్ని నిషేధిస్తూ చట్టం తీసుకురావటం వలన ముస్లిం మహిళలు గౌరవప్రదంగా జీవించే అవకాశం కలిగింది. ఒక మహిళ, కశ్మీర్ వాసిని కాకుండా ఇతరులను పెళ్ళాడితే

ఆరోగ్యం, పౌష్టికాహారం మీద ప్రత్యేక దృష్టి



- మహిళల్లో మెరుగైన ఆరోగ్యం కోసం ప్రభుత్వం రూపాయి చొప్పున శానిటరీ పాడ్స్ అందిస్తోంది. ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాలలో ఇప్పటిదాకా 7 కోట్లకు పైగా శానిటరీ పాడ్స్ అమ్ముడుపోగా ఇకమీదట వాటిమీద జీఎస్టీ తొలగిస్తున్నారు.
- మిషన్ ఇంద్రధనుష్ కింద 90 లక్షలకు పైగా గర్భిణులకు టీకాలు వేశారు.స్వచ్ఛ భారత్ మిషన్ కింద ఇంటింటికీ మరుగుదొడ్డి సౌకర్యం కల్పించి మహిళల గౌరవాన్ని కాపాడారు.
- మాతృత్వ సెలవులను 12 నుంచి 26 వారాలకు పెంచారు. ఉద్యోగం చేసే మహిళలకోసం మొదటిసారిగా ప్రతి కార్యాలయంలోనూ క్రెష్ లు పెట్టారు
- పోషణ్ పథకం కింద 2017 నుంచి రూ.7411 కోట్లు పంపిణీ చేశారు.
- ప్రసూతి మరణాలు 2014-16 లో లక్షకు 130 ఉండగా 2016-18 లో 122 కు తగ్గాయి.
- ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద 1.82 కోట్లకు పైగా మహిళలు లబ్ధిపొందారు. రూ.7849 కోట్లు నేరుగా వారి ఖాతాల్లోకి బదలీ అయింది.

32,000 కు పైగా మహిళా వ్యాపారులు ప్రభుత్వ ఈ-మార్కెట్ ప్లేస్ (జెమ్) పోర్టల్ లో నమోదయ్యారు. దీనివల్ల చిన్న, మధ్యతరహా పరిశ్రమలలో మహిళలు పాల్గొనటానికి అవకాశం ఏర్పడింది.

పిల్లలకు ఆస్తి సంక్రమించకుండా చేస్తూ పాత జమ్మూ, కశ్మీర్ లో అమలులో ఉన్న వివక్షతో కూడుకున్న క్రూరమైన నిబంధనలు, బాల్యవివాహాలను అడ్డుకునే నిబంధనలు లేకపోవటం ఇప్పుడు రద్దయ్యాయి. ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఎ రద్దు ద్వారా ఇవి సాధ్యమయ్యాయి. పైగా, పెళ్ళి తరువాత భార్యలను వదిలేసే ఎన్నారైల మీద కఠిన చర్యలు తీసుకుంటారు.

సామాజిక సాధికారత

మహిళలే కేంద్ర బిందువుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సామాజిక దృక్పథానికి కొత్త నిర్వచనమిచ్చాయి. శారదా చట్టం-1978 లో మార్పులు చేసి మహిళలకు సమానావకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఒక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటుచేసింది. ప్రస్తుతం బాలికల కనీస వివాహ వయసు 18 కాగా మళ్లీ ఆ వయసును నిర్ధారించటం కూడా ఈ టాస్క్ ఫోర్స్ బాధ్యతే. హింసకు గురైన మహిళలకు ఊరట కలిగించేందుకు ప్రభుత్వం ఇటీవలే వైద్యపరమైన గర్భ విచ్ఛిత్తి (MTP) చట్టానికి ఆమోదం తెలిపింది. గర్భ స్రావపు గడువును 20 వారాల నుంచి 24 వారాలకు పెంచింది.వేతనంతో కూడిన మాతృత్వపు సెలవును 12 నుంచి 26 వారాలకు పెంచింది. సామాజిక కట్టుబాట్లను ఛేదిస్తూ, ప్రధాని ఈ మధ్యనే ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ శానిటరీ పాడ్స్ ను ప్రస్తావించారు. జాతినుద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ "నిరుపేద సోదరీమణులు, కూతుళ్ళ ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అదే పనిగా ఆలోచిస్తోంది. జన్ ఔషధి కేంద్రాల ద్వారా 1 రూపాయికే శానిటరీ పాడ్ అందించే బృహత్ కార్యక్రమం చేపట్టాం. కొద్ది కాలంలోనే ఈ 6,000 జన్ ఔషధి కేంద్రాల ద్వారా నిరుపేద సోదరీమణులు, కూతుళ్లకు 5కోట్ల శానిటరీ పాడ్స్ అందించగలిగాం" అన్నారు. ఈ రోజు మహిళలు స్వేచ్ఛగా, ఆర్థిక సాధికారతతో, పట్టుదలతో, సురక్షితంగా ఉన్నామన్న ధీమాతో కేవలం కలలు కనటం కాకుండా వాటిని సాకారం చేసుకుంటున్నారు. దీనికి ప్రధాన కారణం మహిళలు తక్కువ అనే చులకన భావన పోయిన ఆలోచనా దృక్పథమే. "అమ్మాయి అయితే ఏంటట" అనే పరిస్థితి నుంచి "ఆహా, అమ్మాయి పుట్టింది" అనుకునే మార్పు వచ్చింది. ఈ మార్పును ప్రయత్నించి మహిళాసాధికారతను అనుభవపూర్వకంగా చూడండి. మీరు 130 కోట్ల మంది ప్రజలకోసం ఎన్నికైన నాయకునిగా, సామాజిక మాధ్యమాలలో అత్యంత ప్రాచుర్యం ఉన్న ఒక అంతర్జాతీయ రాజనీతిజ్ఞునిగా ఊహించుకోండి. అలాంటప్పుడు ఏడుగురు మహిళలు తమదైన స్ఫూర్తిమంతమైన, పట్టుదలకు ప్రతీక అయిన గాథలతో, సేవాభావంతో మీ బాధ్యతలు స్వీకరిస్తే ఎలా అనిపిస్తుంది? అలాంటి సన్నివేశాన్ని ఎప్పుడూ కనీవినీ కూడా ఉండరు. కానీ ప్రధాని అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని జరుపుకోవటానికి ఎంచుకున పద్ధతి ఇదే. నవ భారత మహిళలు ఎలా ఉన్నతస్థాయికి ఎదుగుతున్నారో చెప్పటానికి ఇదే ఒక ప్రతీక. ప్రభుత్వం వారిని మాటల్లోనూ, చేతల్లోనూ అడుగడుగునా ప్రోత్సహిస్తోంది. ■

స్థానిక ఆటబొమ్మల కోసం గొంతెత్తాల్సిన సమయం ఇది!

పిల్లల మానసిక, సామాజిక, ఉద్వేగపూరిత ఎదుగుదలలో ఆటబొమ్మలకు వాటి ప్రాధాన్యం వాటికుంది. కానీ భారతదేశంలో అందుబాటులో ఉన్న ఆటబొమ్మల్లో 15% మాత్రమే భారత్ లో తయారైనవి. అంతేకాదు, రూ. 7 లక్షల కోట్ల విలువచేసే అంతర్జాతీయ ఆటబొమ్మల మార్కెట్ లో భారత్ వాటా కేవలం 0.5 శాతం. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ స్వయం సమృద్ధ భారత్ ఉద్యమంలో భాగం కావాలని ఆటబొమ్మల పరిశ్రమకు పిలుపునిచ్చారు.

హారప్పా త్రవ్వకాలలో అనేక ఆటబొమ్మలు బైటపడ్డాయి. అంటే ఆటబొమ్మల కథ యుగాలనాటిది. ఆనాడు కూడా పిల్లల మానసిక ఎదుగుదలలో ఆటబొమ్మలు ప్రధాన పాత్ర పోషించాయని చెబుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవలి మన్ కీ బాత్ లో ఆటబొమ్మల ప్రాధాన్యాన్ని ప్రస్తావించారు. అవి భారతీయ సంస్కృతిలో విలీనమైన తీరును గుర్తు చేస్తూ, పిల్లల సర్వతోముఖ వికాసానికి దోహదం చేసేలా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లోనూ, పాఠశాలల్లోనూ వాటిని బోధనోపకరణాలుగా వాడుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. భారత ఆటబొమ్మల పరిశ్రమకు ప్రేరణ కలిగించి 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' దిశలో ప్రోత్సహించాల్సిన సమయమిది. భారతస్వదేశీ ఆటబొమ్మలకోసం గొంతెత్తాల్సిన సమయం కూడా ఇదే.

ప్రమాదకర ఆటబొమ్మలకు పిల్లల్ని ఎందుకు దూరంగా ఉంచాలంటే...



హానికర ఆటవస్తువులు

దిగుమతి చేసుకున్న ఆటవస్తువులలో దాదాపు 66.9శాతం హానికరమైనవి. ఈ విషయంలో సర్వే జరిపిన భారత నాణ్యతా మండలి ఒక నివేదిక రూపొందించింది.

భారతదేశంలో దాదాపు 93 శాతం ఆటబొమ్మలు దిగుమతి చేసుకున్నవే. వాటిని తయారుచేసే విభాగాలు ఎక్కువగా చైనాలో ఉన్నవే. భారత నాణ్యతామండలి నివేదిక ప్రకారం చిన్నపిల్లలకోసం ఉద్దేశించిన మెత్తటి ఆటబొమ్మల్లో ఫ్తాలేట్ అనే కాన్సర్ కారక రసాయనం ఉంటుంది.

ఈ బొమ్మల నుంచి రాలిపడే పీచు నోటికి, ముక్కుకు, గొంతుకు, ఊపిరితిత్తులకు హాని చేస్తుంది. ఈ బొమ్మల్లో ప్రమాదకరమైన పాదరసం, సీసం, ఆర్సెనిక్ లాంటి భార లోహాలు ఉన్నట్టు సర్వేలో తేలింది.

మనకు భారతీయ ఆటబొమ్మలెందుకు?

ఆటబొమ్మల పరిశ్రమలో స్వయం సమృద్ధం కావటానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవను అర్థం చేసుకోవటానికి మనం ముందుగా అంతర్జాతీయ, భారత ఆటబొమ్మల మార్కెట్ ను అర్థం చేసుకోవాలి.

- మార్కెట్ పరిశోధనాసంస్థ (ఐ.ఎం.ఆర్.సి) అందించిన సమాచారం ప్రకారం ప్రపంచ ఆటబొమ్మల మార్కెట్ పరిమాణం 105 బిలియన్ డాలర్లు. ఇందులో 85% వాటా చైనాది కాగా ఆ తరువాత స్థానాల్లో యూరప్, శ్రీలంక, మలేసియా, భారత్ ఉన్నాయి.

- రూ. 7 లక్షల కోట్ల అంతర్జాతీయ ఆటబొమ్మల మార్కెట్ లో భారత్ వాటా కేవలం 0.5 శాతమే. ప్రపంచ మార్కెట్ 135 బిలియన్ డాలర్లకు ఎదుగుతుందని అంచనా.
- 2011-18 నుంచి భారత్ ఆటబొమ్మల పరిశ్రమ 15.9 శాతం ఎదుగుదల నమోదు చేసుకుంది. దీని మార్కెట్ పరిమాణం 1.5 బిలియన్ డాలర్లు.
- భారత్ లో వ్యవస్థీకృత ఆటబొమ్మల పరిశ్రమ విలువ 3500-4500 కోట్లు ఉంటుందని అంచనా. అందులో 15% స్థానిక తయారీ కాగా మిగిలిన 85% అవసరాలకు దిగుమతి చేసుకుంటున్నాం.

కేంద్రం తీసుకున్న చర్యలేంటంటే..

4,000 తయారీ విభాగాలు

ఎంఎస్ఎంఇ కింద 4,000 తయారీ విభాగాలు ఉన్నాయని, అందులో 75% సూక్ష్మ, 22% చిన్న, మధ్య తరహా, 3% భారీ యూనిట్లు ఉన్నాయని పరిశ్రమ, అంతర్జాతీయ వర్తక ప్రోత్సాహక విభాగం(డిపిఐఐటి) , వాణిజ్య మంత్రిత్వశాఖ చెబుతున్నాయి.

ప్రభుత్వం ఒక ద్విముఖ వ్యూహంతో పనిచేస్తోంది. మొదటిది, స్థానిక ఆటబొమ్మల తయారీ పరిశ్రమను మెరుగుపరచటం. రెండోది, భారతీయ ఆటబొమ్మలకు భారత్ లో విదేశీ ఆటబొమ్మలతోపోటీపడగలవాతావరణం కల్పించటం. పిల్లల ఆరోగ్యం దృష్ట్యా భారత ఆటబొమ్మలు ఆరోగ్యవంతంగా తయారుచేయిస్తున్నారు.

- భారత ఆటబొమ్మల పరిశ్రమను పునరుద్ధరించటానికి, భారత్ లో అందుబాటులో ఉండే ఆటబొమ్మల నాణ్యతను మెరుగుపరచటానికి డిపిఐఐటి అనేక చర్యలు తీసుకుంది.
- దేశంలో తయారైన, లేదా దిగుమతి అయిన ఆటబొమ్మలు బిఐఎస్ జారీచేసిన నాణ్యతాప్రమాణాలకు తగినట్టుగా ఉండేలా భారత్ లో అమ్మే ఆటబొమ్మలకు ధ్రువీకరణ తప్పనిసరి చేశారు. ఈ కొత్త ఆదేశాల ప్రకారం హస్తకళారూపాలు, జిఐ బొమ్మలకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉంది.

- స్వదేశీ మార్కెట్ లో భారత ఆటబొమ్మల పరిశ్రమకు ఊతమిచ్చేలా విదేశీ ఆటబొమ్మల మీద దిగుమతి సుంకం పెంచారు.
- ఆటబొమ్మల తయారీ క్లస్టర్లుగా ఎదుగుతున్న కర్ణాటకలోని రామనగరం జిల్లా చెన్నపట్న, ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణాజిల్లా కొండపల్లి. తమిళనాడులోని తంజావూరు జిల్లా, అస్సాం లోని దుబ్రి జిల్లా, ఉత్తరప్రదేశ్ లోని వారణాసి, గౌతమ బుద్ధ నగర్ జిల్లాలమీద ప్రత్యేక దృష్టి సారించారు. ఇలాంటి ప్రదేశాలు ఇంకెన్నో ఉన్నాయి.
- భారత ఆటబొమ్మలను ప్రోత్సహించటానికి విద్యా మంత్రిత్వశాఖ 14 అంశాల కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ కార్యక్రమం కింద వచ్చే రెండు మూడేళ్లలో ఎన్.సి.ఇ.ఆర్.టి, సిబిఎస్ఇ, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు ఆటబొమ్మలే అంశంగా సైన్స్ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తాయి.
- చరిత్ర, విజ్ఞాన శాస్త్రాలు, గణితం అర్థం చేసుకోవటానికి ఈ ఆటబొమ్మలను వాడుకునే విధంగా పాఠ్యాంశాలు తయారుచేసే బాధ్యతను, బొమ్మల లైబ్రరీలు రూపుదిద్దే బాధ్యతను ఎన్ సి ఇ ఆర్ టి తదితర నోడల్ సంస్థలకు అప్పగించారు. దీన్ని జాతీయ విద్యావిధానంతో అనుసంధానం చేస్తున్నారు.

ఈ చర్యలు ఎలా లబ్ధి కలిగిస్తాయి..

1. ఆటబొమ్మల పరిశ్రమ విధానం వలన, ముఖ్యంగా నైపుణ్యం, పాక్షిక నైపుణ్యం ఉన్న, నైపుణ్యంలేని, మహిళలకు ఉపాధి కలుగుతుంది

2. స్థానిక ఆటబొమ్మలద్వారా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించవచ్చు. పిల్లల మానసిక ఎదుగుదలలో భాగమయ్యేలా అంగన్వాడీలు, పాఠశాలలను అనుసంధానం చేస్తున్నారు.

3. పిల్లలకు ఆరోగ్యపరంగా ఎలాంటి హానీ చేయని మంచి నాణ్యమైన ఆటబొమ్మలు అందుతాయి. ■

ఆశావహ భరోసా

సుపరిపాలన దినోత్సవం సందర్భంగా పూర్వ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని గుర్తుకు తెచ్చుకుంటూ- దేశంలో వ్యవసాయ సంస్కరణల రూపకర్త ఆయనేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2022నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేయడానికి ప్రస్తుత ప్రభుత్వం కట్టుబడి ఉంది

రైతు ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేయడం ఒక్కటే కాకుండా రైతుకు పంట నష్టభయం నుంచి విముక్తి దిశగా ''ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన'' (పిఎంఎఫ్‌బివై)ను ప్రభుత్వం ప్రారంభించింది. మరోవైపు 'పిఎమ్ కిసాన్ సమ్మాన్ నిధి పథకం' ప్రారంభించాక ఇప్పటిదాకా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ. 1.10 లక్షల కోట్ల సొమ్ము బదిలీ అయింది. సుపరిపాలనకు నిదర్శనం ఇదే. కాగా, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం ద్వారా సుపరిపాలన సాధ్యమవుతోంది. కాబట్టే ఒక్క క్షణంలో రూ. 18,000 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ అయ్యాయి.

సుపరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ- ''కమీషన్ లేదు... కోతల్లేవు... అక్రమాలకు తావులేదు. సాంకేతిక పరిజ్ఞానంతో పిఎమ్ కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో లీకేజీలకు తావులేకుండా పోయింది. ఆన్‌లైన్ ద్వారా రైతుల నమోదు, వారి ఆధార్ నంబరుతోపాటు రాష్ట్ర ప్రభుత్వాల తోడ్పాటుతో బ్యాంకు ఖాతాల తనిఖీ ఆధారంగా ఈ వ్యవస్థ సృష్టించబడింది'' అని చెప్పారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో 70 లక్షల మందికి పైగా రైతులు మినహా

> **నేడు దేశం యావత్తూ అటల్ జీ స్మరిస్తూ ఆయనకు సగౌరవంగా నివాళి అర్పిస్తోంది. ఒకవిధంగా దేశంలో ఇప్పుడు అమలుచేస్తున్న వ్యవసాయ సంస్కరణల రూపకర్త కూడా అటల్ బిహారీ వాజ్‌పేయి గారే. పేదలు, రైతుల ప్రయోజనాలకు ఉద్దేశించిన అన్ని పథకాల్లోనూ చోటుచేసుకునే అవినీతిని ఓ జాతీయ వ్యాధిగా అటల్ గారు పరిగణించారు**
>
> **ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**

పిఎంఎఫ్‌బివై ద్వారా ప్రయోజనాలు

- బీమా రుసుములో మిగిలిన 90 శాతం ప్రభుత్వమే చెల్లించినప్పటికీ రాయితీ పొందడానికి గరిష్ఠ పరిమితి ఏదీ లేదు.
- ఈ పథకాన్ని 2016 ఫిబ్రవరి నుంచి అమలు చేసిన నేపథ్యంలో 2016-17 బడ్జెట్ లో దీనికి కేటాయింపులు రూ.5,500 కోట్లు కాగా, 2019 మధ్యంతర బడ్జెట్ లో ప్రకటించిన మేరకు కేటాయింపులను ప్రభుత్వం 154 శాతం పెంచింది.
- పిఎంఎఫ్‌బివై ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటిదాకా 41 శాతం రైతులు దీని పరిధిలోకి వచ్చారు.

పిఎం కిసాన్ సమ్మాన్ యోజన

- దేశంలోని 9 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.18,000 కోట్లు నేరుగా జమ
- పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటిదాకా మొత్తం రూ.1.10 లక్షల కోట్లు బ్యాంకు ఖాతాలకు బదిలీ
- రైతులు తమ పంటకు సముచిత ధర పొందే విధంగా ప్రభుత్వం భరోసా ఇస్తోంది
- స్వామినాథన్ కమిటీ నివేదికలోని సిఫారసుల ప్రకారం పంటలకు కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి)ను సాగు వ్యయానికి ఒకటిన్నర రెట్లు అధికంగా ప్రభుత్వం నిర్ణయించింది.

మరింత రైతుల అందుబాటులోకి: కిసాన్ రైలు

రైతుల సార్వత్రిక అభివృద్ధి దిశగా ప్రభుత్వ చిత్తశుద్ధిని ఇప్పటిదాకా తీసుకున్న వినూత్న చర్యలే రుజువు చేస్తున్నాయి. ఆ మేరకు ఒక లక్ష కోట్ల రూపాయలతో ఏర్పరచిన వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి 'ఆత్మనిర్భర్ భారత్' ఉద్యమానికి ఉత్తేజమిస్తూ అంతర్గతలను సంధాన రంగాన్ని బలోపేతం చేస్తుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వం ఇతరత్రా చర్యలు చేపట్టడమేగాక మరో ప్రతిష్ఠాత్మక కిసాన్ రైలు ప్రాజెక్టు కూడా సాకారమైంది. ఈ మేరకు మహారాష్ట్రలోని సంగోలా నుంచి పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్ వరకూ 100వ కిసాన్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. తద్వారా దేశంలోని అన్నదాతలకు మరింత బలం చేకూర్చాలన్న తన దృఢ సంకల్పాన్ని ఆయన మరోసారి చాటుకున్నారు.

కరోనా మహమ్మారి సమయంలోనూ గడచిన 4 నెలల్లో 100 కిసాన్ రైళ్ల ప్రారంభం కావడంపై ప్రధాన మంత్రి హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు కిసాన్ రైళ్లలో రవాణాకు కనీస పరిమాణమంటూ నిర్ణయించలేదు. దీనివల్ల రైతు పండించిన పంట ఎంత స్వల్పమైనా ఈ రైలు ద్వారా గిట్టుబాటు ధర లభించే పెద్ద మార్కెట్ వరకూ తక్కువ ఖర్చుతో తరలించే వీలుంటుంది.

- కిసాన్ రైలు ద్వారా పశ్చిమ బెంగాల్ లోని లక్షలాది చిన్న రైతులకు భారీ చేయూత లభించింది.
- నిల్వతో అనుసంధానమైన మౌలిక సదుపాయాలు, వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడించే ఆహార తయారీ పరిశ్రమలకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది.
- దీనికి అనుగుణంగా 'ప్రధాని కృషి సంపద యోజన' కింద మెగా ఫుడ్ పార్కులు, శీతల గిడ్డంగుల మౌలిక సదుపాయాలు, వ్యవసాయ ఉత్పత్తుల తయారీ సముదాయాల రూపేణా 6,500 పథకాలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అలాగే ఆత్మనిర్భర్ అభియాన్ ప్యాకేజీ కింద ఆహార తయారీ సూక్ష్మ పరిశ్రమలకు రూ.10,000 కోట్లు మంజూరు చేయబడ్డాయి
- కిసాన్ రైళ్ల సదుపాయంతో 80 శాతానికి పైగా చిన్న, సన్నకారు రైతులు లబ్ధి పొందుతారు
- ఈ రైళ్లలో 50 నుంచి 100 కిలోల పార్సిల్ కూడా రవాణా చేయవచ్చు
- ఇప్పటిదాకా ఈ రైళ్లలో రవాణా అయినవాటిలో అతిచిన్నది కేవలం 3 కిలోల దానిమ్మ పండ్ల పార్సిల్ కావడం గమనార్హం. అంతేకాదు... ఒక కోళ్లఫారం యజమాని కూడా ఈ రైలు ద్వారా కేవలం 17 డజన్ల గుడ్లను రవాణా చేశాడు
- కిసాన్ రైలు, కృషి ఉడాన్ (విమానం), వంటి వసతుల ద్వారా ప్రభుత్వం సుదూర, మారుమూల ప్రాంతాల రైతులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లను కూడా అందుబాటులోకి తెచ్చింది
- ఈ రైలు ఒకవిధంగా 'కదిలే శీతల గిడ్డంగి' వంటిది. అంటే- ఇందులో పండ్లు, కూరగాయలు, పాలు, చేపలు, ఇతరత్రా త్వరగా పాడయ్యే వస్తువులను కూడా ఒకచోట నుంచి మరొక చోటకు సురక్షితంగా రవాణా చేయవచ్చు

దేశమంతటా అన్నదాతలు ఈ పథకంతో లబ్ధి పొందుతున్నారు. అంతేకాకుండా, మొత్తం పంటకాలంలో అన్నిరకాల ప్రకృతి విపత్తుల నుంచి రైతుకు రక్షణ కవచంలా ఉండేలా, కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ముప్పు తొలగింపు కార్యక్రమాల్లో పిఎంబిఎఫ్‌వై కూడా ఒకటి.

అతి తక్కువ రుసుము చెల్లింపు ద్వారా అత్యధిక విలువతో పంటకు బీమా రక్షణ కల్పించే తొట్టతొలి పథకం ఇదే.

ఇక రైతులు వ్యవసాయోత్పత్తి నష్టభయాన్ని మెరుగైన రీతిలో నిభాయించగలరని, తద్వారా ఆదాయాన్ని స్థిరీకరించుకోగలరని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు ఈశాన్య భారత ప్రాంతంలోనూ ఈ పథకం మరింతగా విస్తరిస్తోంది. ■

ప్రభుత్వం సర్వసన్నద్ధం
కొవిడ్-19 టీకాల ప్రక్రియ

దేశవ్యాప్తంగా కొవిడ్-19 టీకాలిచ్చే ప్రక్రియను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ మేరకు తొలిదశలో సుమారు 30 కోట్ల మంది ప్రజలకు టీకాలు వేస్తారు. నమూనా కసరత్తు ఇప్పటికే మొదలైన నేపథ్యంలో కరోనా వైరస్‌పై యుద్ధంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఆవిర్భవించనుంది.

కొవిడ్-19 టీకా కోసం ఎదురుచూపులు ఎట్టకేలకు ఫలించాయి! కరోనా వైరస్ మహమ్మారిపై పోరాటంలో భారతదేశం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే కీలకపాత్ర పోషించింది. ఇందులో భాగంగా టీకాల రూపకల్పనలో నిమగ్నమైన శాస్త్రవేత్తలకు ప్రభుత్వం పూర్తి మద్దతిచ్చింది. అదే సమయంలో టీకా సిద్ధం కాగానే ఎలాంటి జాప్యం లేకుండా ప్రజలకు అందించడానికి వీలుగా అవసరమైన చర్యలన్నీ చేపట్టింది. తదనుగుణంగా టీకాల పంపిణీ వ్యవస్థను పరీక్షించేందుకు నమూనా కసరత్తును కూడా ప్రారంభించింది.

కొవిడ్-19 టీకాల కార్యక్రమం కోసం నిర్వహణ మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. టీకా ఇచ్చిన తర్వాత వారిని సుమారు 30 నిమిషాలపాటు పరిశీలనలో ఉంచుతారు. మొత్తంమీద తొలిదశలో 30 కోట్ల మందికి టీకాలు ఇవ్వనున్నారు. వీరిలో ఆరోగ్యసంరక్షణ కార్యకర్తలు, ముందువరుస సిబ్బంది, 50 ఏళ్లకు పైబడినవారు, ఇతరత్రా అనారోగ్యాలతో బాధపడేవారు ఉంటారు.

ప్రాధాన్య జనాభా సమూహాల చేర్పు

కొవిడ్-19 టీకాల ప్రక్రియ అమలుపై జాతీయ నిపుణుల కమిటీ (నెగ్ వ్యాక్) సలహా మేరకు తొలిదశలో టీకాలు వేసేందుకు కింద పేర్కొన్న వర్గాల వారిని ఎంపిక చేశారు:

1 **ఆరోగ్య సంరక్షణ కార్యకర్తలు:** ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లోని సుమారు కోటి మంది ఆరోగ్య సంరక్షణ కార్యకర్తలు

2 **ముందు వరుస ప్రజారోగ్య సిబ్బంది:** కేంద్ర, రాష్ట్రాల పోలీసు విభాగాల నుంచి దాదాపు 2 కోట్ల మంది.. వీరిలో సాయుధ బలగాలు, హోమ్ గార్డులు, పౌర రక్షణ సంస్థలు, విపత్తు నిర్వహణ స్వచ్ఛంద కార్యకర్తలు, పురపాలికల కార్మికులు.

3 **ప్రాధాన్య వయో సమూహాలు:** సుమారు 27 కోట్ల మంది ప్రాధాన్య వయో సమూహాల్లో ఉన్నారు. ఆ మేరకు 50 ఏళ్లకు పైబడినవారు, ఇతరత్రా అనారోగ్యాలతో బాధపడేవారు ఉన్నారు.

టీకాల ప్రక్రియ

టీకాలు ఇవ్వడం కోసం 'వ్యాక్సినేటర్ అధికారులు' పేరిట ఐదుగురేసి సభ్యులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటవుతాయి





96.19 శాతం కోలుకుంటున్నవారి సగటు

1.45 శాతం మరణాల సగటు

ఇప్పటిదాకా నిర్వహించిన పరీక్షల సంఖ్య **17,56,35,761**

రెండు గజాల దూరం

కోలుకున్న బాధితుల సంఖ్య - 99,46,867

చురుకైన కేసులు	మొత్తం రోగులు	మొత్తం మరణాలు
2,43,953	1,03,41,416	1,50,858

జనవరి 4 వరకు గల సమాచారం ప్రకారం; మూలం: కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ

టీకాల కోసం నమోదు

- టీకాల కోసం పేర్ల నమోదును 'కో-విన్ యాప్' ద్వారా మాత్రమే నిర్వహిస్తారు. దీన్ని కేంద్ర మంత్రిత్వశాఖ/రాష్ట్ర ప్రభుత్వాలు లేదా జిల్లా యంత్రాంగం అప్ లోడ్ చేస్తాయి
- టీకా కోసం తమ పేరును స్వయంగా నమోదు చేసుకునేవారు నిర్దేశిత 15 రకాల ధ్రువీకరణ పత్రాల జాబితాలో ఏదైనా ఒకదాన్ని సమర్పించాల్సి ఉంటుంది
- ఈ జాబితాలో- ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఆరోగ్య బీమా, కేంద్ర కార్మికశాఖ జారీచేసిన స్మార్ట్ కార్డు, ఉపాధిహామీ పథకం జాబ్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, పాస్ పోర్ట్, తపాలా కార్యాలయ పాస్ బుక్, పెన్షన్ కాగితాలు, పనిచేసే కార్యాలయం జారీచేసిన గుర్తింపు కార్డు, ఓటరు గుర్తింపు కార్డు వగైరాలున్నాయి.
- టీకాలు వేసే ప్రక్రియకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలకు ముఖ్యమైన ఆదేశాలు ఇవ్వబడ్డాయి. దీనికి సంబంధించి రాష్ట్ర, జిల్లాస్థాయి కమిటీలు ఇప్పటికే సమావేశమై చర్చించి సన్నద్ధమయ్యాయి.

తొలిదశలో ఉచితంగా టీకాలు

- టీకాలు వేసే ప్రక్రియకు సంబంధించి 2021 జనవరి 2న సంపూర్ణ స్థాయిలో నమూనా కసరత్తు పూర్తయింది
- కొవిడ్-19 టీకా వేయడంపై ఆరోగ్య వ్యవస్థలో ఏర్పాటైన యంత్రాంగాల సన్నద్ధత, నిర్వహణ యోగ్యతలను పరీక్షించేందుకు ఈ నమూనా కసరత్తు నిర్వహించబడింది.
- లబ్ధిదారుల సమాచారం అప్ లోడ్, టీకా కేంద్రాల కేటాయింపు, సూక్ష్మ ప్రణాళిక, టీకాల కేటాయింపు, పరీక్షార్థులైన లబ్ధిదారులతో టీకా ప్రదేశాల నిర్వహణ, నివేదన యంత్రాంగం వగైరా అంశాలన్నీ ఈ నమూనా కసరత్తు సందర్భంగా పరీక్షించబడ్డాయి.
- "మనం ఎన్నికలకు సిద్ధమయ్యే తరహాలోనే వైద్య బృందాల్లోని ప్రతి సభ్యుడికీ తగిన శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది" అని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ చెప్పారు.
- మొత్తం కోటి మంది ఆరోగ్య కార్యకర్తలకు, 2 కోట్ల మంది ముందువరుస సిబ్బందికి ఉచితంగా టీకాలు వేస్తారు.
- సీరమ్ ఇన్‌స్టిట్యూట్, భారత్ బయోటెక్ సంస్థలు అభివృద్ధి చేసిన 'కోవాగ్జిన్ టిఎం', 'కోవిషీల్డ్' టీకాలను అత్యవసర పరిస్థితుల్లో పరిమితంగా వినియోగించడానికి సంబంధిత నిపుణుల కమిటీ అనుమతి మంజూరు చేసింది.

ప్రపంచవ్యాప్తంగా కొవిడ్-19 పరిస్థితి ఆందోళనకరంగా మారుతున్నప్పటికీ భారతదేశంలో మాత్రం మహమ్మారి స్థిరమైన, నిరంతర క్షీణత స్పష్టంగా కనిపిస్తోంది. దేశంలో దిగ్బంధానికి ముందు, ఆ తర్వాత ప్రభుత్వం సర్వసన్నద్ధంగా ఉండటమే ఈ సత్ఫలితానికి కారణం. ఇక టీకాలు వేసే కార్యక్రమం తర్వాత సిరంజిలు, ఇతరత్రా వైద్య వ్యర్థాలను తొలగించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పటికే తగు సూచనలు జారీ అయిన నేపథ్యంలో టీకాల ప్రక్రియపై కేంద్ర ప్రభుత్వ సమర్థ సన్నద్ధతను అంచనా వేయవచ్చు. ■

పర్యాటక రంగ అభివృద్ధి ఉజ్వల భారతదేశం కోసం

గత ఆరు సంవత్సరాలలో పర్యాటకరంగం ఆరోగ్యకరమైన వృద్ధిని సాధించింది. భారతదేశంలో సుందర ప్రదేశాలు, వైవిధ్యం, నిర్మాణ సామర్థ్యం వంటి అంశాల ఆధారంగా ఈ రంగం విజయవంతంగా అభివృద్ధి సాధిస్తోంది. 2020లో కొవిడ్-19 మహమ్మారి సమయంలో కూడా పర్యాటక రంగం అభివృద్ధికి సిద్ధంగా ఉంటూ, రాబోయే రోజుల్లో తన విజయగాథను పునరావృతం చేయనుంది.

ప్రపంచ ఏడు వింతల్లో ఒకటైన తాజ్‌మహల్, ఐక్యతా విగ్రహం (statue of unity) పర్యాటక ప్రేమికులకు కొత్త ఆకర్షణగా నిలుస్తున్నాయి. పర్యాటకరంగ ప్రదర్శనకు భారతదేశం అపరిమితమైన పరిధిని, బలాన్నీ కలిగివుంది. భారతదేశ వైవిధ్యంలోనే దాని సౌందర్యం ఉంది. పర్వతాలు, సముద్రాలు, ఇసుక దిబ్బలు, ద్వీపకల్పాలు వంటి అనేక ప్రకృతి సౌందర్యాలు ప్రత్యేకత సంతరించుకుని, ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉండడంతో ఇది ప్రజల జీవన విధానాన్ని మెరుగుపరచడమే కాక, దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు కూడా దోహదపడుతోంది.

‘‘నేను మిమ్మల్ని ఒక్కటే అడుగుతున్నాను. యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడానికీ, ప్రపంచంలో భారతదేశ ఖ్యాతిని పెంచడానికీ, భారతదేశ సమర్థత ప్రపంచానికి చాటి చెప్పడానికి ఈ రంగం ఎంతగానో

> **If we, 125 Crore Indians, decide that we have to give importance to our tourism sector, we can attract the world. We can draw a very large number of tourists to our side. Through this we can provide new employment opportunities to several million young people in India. Be it the government, institutions, society, citizens – we all have to come together to make this happen. Come, let's make an endeavour in this direction**
>
> **Prime Minister Narendra Modi in Mann Ki Baat, March 27, 2016**

ఉపయోగపడుతోంది.

2022 లో భారతదేశం 75వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోనున్న సందర్భంగా మనం మన కుటుంబాలతో దేశంలోని కనీసం 15 పర్యాటక ప్రదేశాలనైనా సందర్శించాలనే నిర్ణయం తీసుకోవలసిన సమయం ఆసన్నమైంది'' అని మన ప్రధాని నరేంద్ర మోదీ 2019 ఆగస్ట్ 15వ తేదీ స్వాతంత్రదినోత్సవం సందర్భంగా అన్నారు.

హ్యూస్టన్, టెక్సాస్‌లో జరిగిన 'హౌడీ మోదీ' కార్యక్రమంలో కూడా కనీసం అయిదు విదేశీ కుటుంబాలు భారతదేశం పర్యటించే విధంగా వారిని ప్రేరేపించేందుకు కృషి చేయాలని ప్రధాని అక్కడి ప్రవాస సంఘాలకు విజ్ఞప్తి చేశారు.

స్వయం ప్రతిపత్తి గల భారతదేశ సాధన కోసం దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఈ రంగంపై దృష్టి సారించింది. ప్రభుత్వ ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తున్నాయి. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆన్ ట్రావెల్, పర్యాటక పోటీతత్వం 2019 నివేదిక ప్రకారం 140 దేశాల్లో భారతదేశం 34వ స్థానంలో ఉంది. 2017లో వీరు పొందుపరిచిన నివేదికతో పోల్చితే ఇది 6 స్థానాలకు పైగా ర్యాంకింగ్‌ను మెరుగు పరుచుకుంది. భారతదేశంలో వాయు రవాణా రంగంలో కూడా మౌలిక సదుపాయాలు మెండుగా ఉన్నాయి (33వ స్థానంలో ఉంది) ఇంకా సహేతుకమైన గ్రౌండ్ మరియు పోర్ట్ మౌలిక సదుపాయాలు ఉన్నాయి (28వ స్థానం), 'ఉడాన్ పథకం' కింద కేంద్ర ప్రభుత్వం కొత్తగా మరో 100 విమానాశ్రయాలను చేర్చనుంది. ఇలాంటి కార్యక్రమాలు పర్యాటక పరిశ్రమ అభివృద్ధికి అధనపు బలాన్ని చేకూర్చుతాయి.

జిడిపి పరంగా తీసుకుంటే పర్యాటక రంగం మొదటి పది స్థానాల్లో నిలుస్తుంది. దేశంలో విదేశీ పెట్టుబడులకు కూడా ఇదే అతి పెద్ద ఆధారంగా ఉంది. తాజా గణాంకాల ప్రకారం దేశంలో పర్యాటక పరిశ్రమ సుమారు 13% ఉపాధి అవకాశాలకు దోహదపడుతోంది. సుమారు 10 కోట్ల మంది ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఫిక్కి (FICCI) నివేదిక ప్రకారం 2029 కల్లా భారత పర్యాటక పరిశ్రమ విలువ 35 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుంది. పర్యాటక పరిశ్రమలో మౌలిక సదుపాయాలను మరింత మెరుగు పరచేందుకు ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపట్టనుంది.

బౌద్ధ సర్క్యూట్

- ప్రభుత్వం చేపడుతున్న అత్యంత ప్రతిష్టాత్మక పథకాలలో ఒకటి బౌద్ధ సర్క్యూట్. 'స్వదేశీ దర్శన్ స్కీమ్' కింద 15 బౌద్ధ నేపథ్యమున్న వాటిని గుర్తించి అభివృద్ధి చేస్తున్నారు.
- గౌతమ బుద్ధుడి జీవన గమనంలో ఎదురైన వివిధ ఘట్టాలను పర్యాటకులకు తెలియజేయడమే ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ముఖ్య ఉద్దేశం.
- ఉత్తర్ ప్రదేశ, బీహార్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లో బౌద్ధ నేపథ్య అంశాలను వెలికితీసి అభివృద్ధి చేసేందుకు మొత్తం అయిదు ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం 355.26 కోట్ల రూపాయలు మంజూరు చేసింది.

స్వదేశీ దర్శన్

ఈ పథకం 2014-15లో ప్రారంభమైంది. అవసరమైన భవనాలు, మౌలిక సదుపాయాలతో సమగ్ర వృద్ధిపై దృష్టిపెట్టి టూరిజం సర్క్యూట్లను అభివృద్ధి చేయడమే ఈ థీమ్ ముఖ్య ఉద్దేశం. తద్వారా ఆయా ప్రాంతాల ప్రజల కోసం కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించే వీలు కలుగుతుంది. అభివృద్ధి చేయాల్సిన 15 సర్క్యూట్లను గుర్తించారు. అవి నార్త్ ఈస్ట్ ఇండియా సర్క్యూట్, బౌద్ధ సర్క్యూట్, హిమాలయ సర్క్యూట్, కోస్టల్ సర్క్యూట్, కృష్ణా సర్క్యూట్, ఎడారి సర్క్యూట్, గిరిజన సర్క్యట్, ఎకో సర్క్యూట్, వైల్డ్ లైఫ్ సర్క్యూట్, రూరల్ సర్క్యూట్, ఆధ్యాత్మిక సర్క్యూట్, రామాయణ సర్క్యూట్, హెరిటేజ్ సర్క్యూట్, తీర్థంకర్ సర్క్యూట్, సూఫీ సర్క్యూట్. మొత్తం 77 ప్రాజెక్టుల కోసం 6035.70 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది.

అప్నీ ధరోహర్, అప్నీ పెహచన్: వారసత్వ ప్రదేశాలను అభివృద్ధి చేసి ప్రణాళికాబద్ధంగా, దశలవారీగా వాటిని పర్యాటక స్నేహపూర్వకంగా మార్చడమే ఈ పథకం లక్ష్యం. దేశంలోని వివిధ వారసత్వ ప్రదేశాలు, ఇతర పర్యాటక ప్రదేశాలు, స్మారక చిహ్నాలను ప్రైవేట్, పబ్లిక్ కంపెనీలు, సంస్థలు, వ్యక్తులు సి.ఎస్.ఆర్ కింద దత్తత తీసుకునేలా ప్రోత్సహించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.

తీర్థ పునరుజ్జీవనం, ఆధ్యాత్మిక, వారసత్వ వృద్ధి డ్రైవ్ (PRASHAD): తీర్థయాత్రా పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ఈ పథకంలో భాగంగా 28 రాష్ట్రాల్లో 51 సైట్లను గుర్తించి వాటిని అభివృద్ధి చేస్తున్నారు. ఈ స్కీమ్ కోసం 17 రాష్ట్రాల్లో 28 ప్రాజెక్టుల కోసం 840.02 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.

ప్రధానమైన పర్యాటక ఉత్పత్తుల అభివృద్ధి : దేశంలోని వివిధ ప్రాంతాల్లో వైవిధ్యాన్ని గుర్తించి నిచే టూరిజం (NICHE TOURISM) ఉత్పత్తులను అభివృద్ధి చేసేందుకు పర్యాటలక మంత్రిత్వ శాఖ చొరవ తీసుకుంది. పర్యాటక రంగం కాలానుగుణంగా ఎదురైయ్యే సవాళ్ళను అధిగమించి, భారతదేశంలో 365 రోజులూ పర్యాటక ప్రదేశాలు సందర్శించే విధంగా ప్రోత్సహించేందుకు పర్యాటక ఉత్పత్తులైన క్రూజ్, అడ్వెంచర్, మెడికల్, వెల్నెస్, గోల్ఫ్, పోలో, సమావేశాలు, ప్రోత్సాహకాలు, సమావేశాలు & ప్రదర్శనలు ((MICE), ఎకో-టూరిజం, ఫిల్మ్ టూరిజం, సస్టైనబుల్ టూరిజం మొదలైన వాటికి ప్రచారం చేస్తున్నారు.

వైద్య పర్యాటకం

- వైద్య చికిత్సల పర్యాటక రంగం ద్వారా దేశానికి విదేశీ మారకద్రవ్యం అత్యధికంగా లభిస్తోంది.
- 2020 నివేదికల ప్రకారం భారతదేశ వైద్య చికిత్సల పర్యాటకరంగం ద్వారా వచ్చే ఆదాయ అంచనా 5 నుంచి 6 బిలియన్ డాలర్ల దాకా వుంది.
- 2019 ఆగస్టు 30 నుంచి భారతదేశంలో విదేశీ పర్యాటకులకు మెడికల్ వీసా లేకుండా వైద్య సేవలు అందుబాటులో వున్నాయి. దీనికి అవయవ మార్పిడి చికిత్సలు మినహాయింపు.

పర్యాటకుల సంఖ్యలో పెరుగుదల

- 2019లో భారతదేశాన్ని సందర్శించిన విదేశీ పర్యాటకుల సంఖ్య 10.89 మిలియన్. ఇది ముందు సంవత్సరంకంటే 3.2 శాతం అధికం.
- పర్యాటకరంగం ద్వారా 2019లో విదేవీ మారక ద్రవ్య సంపాదన రూ. 2,11,661 కోట్లు. ఈ విషయంలో వార్షిక వృద్ధి రేటు 8.6 శాతం.
- 2019 సంవత్సరంలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సందర్శించిన దేశీయ పర్యాటకులు 2321.98 మిలియన్లు. అంతకు ముందు సంవత్సరం ఈ సంఖ్య 1853.79 మిలియన్లు. ఈ విషయంలో నమోదైన వృద్ధి 25.3 శాతం.

పర్యాటకుల కోసం ఎలక్ట్రానిక్ వీసా, ఇతర సౌకర్యాలుS

- ప్రస్తుతం 165 దేశాల పౌరుల కోసం ఎలక్ట్రానిక్ వీసా సౌకర్యం అందుబాటులో ఉంది. ఇవి ఇప్పుడు దేశంలో 25 విమానాశ్రయాలు, 5 నౌకాశ్రయాలలో పొందవచ్చు.
- పర్యాటకుల కోసం 24 గంటల బహుళ భాషల్లో హెల్ప్ లైన్ సౌకర్యం ప్రారంభమైంది. ఎలక్ట్రానిక్ వీసా చెల్లుబాటు 30 నుండి 60 రోజులకి పెరిగింది.
- భారతదేశ సందర్శనార్థం పర్యాటకులకు స్వాగత కార్డులు ఇస్తున్నారు. వీటిలో పర్యాటకులకు అవసరమైన ముఖ్య సమాచారమంతా ఒకే చోట పొందుపరుస్తారు
- దేశంలో 10 ముఖ్యమైన స్మారక చిహ్నాల సందర్శన సమయాలు సవరించారు. ఇప్పుడు అవి ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పర్యాటకుల సందర్శన కోసం తెరిచి ఉంటాయి

ఆయా ప్రాంతాల్లో సామాజిక ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచడంతో పాటు మొత్తం ఆర్థిక వ్యవస్థనే పటిష్టపరిచే విధంగా రెండు అత్యంత కీలక పథకాలు ఉన్నాయి. అవి స్వదేశీ దర్శన్, పిల్గ్రిమేజ్ రిజువనేషన్ అండ్ స్పిరిచువల్ హెరిటేజ్ ఆగ్మెంటేషన్ డ్రైవ్ (PRASHAD). కరోనా మహమ్మారి పర్యాటక రంగంపై తీవ్ర ప్రవాభాన్ని చూపిస్తోంది. CII అంచనాల ప్రకారం విదేశీ పర్యాటకుల సంఖ్య 58 నుంచి 78 శాతానికి పడిపోయింది. కరోనా సమయంలో కూడా ప్రభుత్వం దేఖో అప్నా దేశ్ పేరిట వెబినార్ సిరీస్ ద్వారా టూరిజాన్ని ప్రోత్సహిస్తోంది. 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' కార్యక్రమం కింద భారతదేశంలోని గొప్ప వైవిధ్యాన్ని ప్రదర్శించడానికి ఈ సిరీస్ ఒక మంచి ప్రయత్నం. ఈ వెబ్‌నార్ సిరీస్ ద్వారా పర్యాటక మంత్రిత్వశాఖ 'ఇండియాస్ హిడెన్ జెమ్స్' వంటి విభిన్న కార్యక్రమాలు చేపట్టింది. ఇది సందర్శనాలపై తక్కువ దృష్టిని కేంద్రీకరించినా ఆకర్షణీయమైన గమ్యస్థానాలపై దృష్టిసారించింది. 'బర్డింగ్ ఇన్ ఇండియా' అనేది మరొకటి. ఈ దేశంలో పక్షులు, పక్షుల అవకాశాల చుట్టూ ఈ పథకం కేంద్రీకృతమై ఉంటుంది. భారతదేశం నిజంగా కలైడోస్కోప్ లాంటిది. ఇక్కడ ప్రతీ మలుపూ విభిన్నమైన రూపురేఖలతో, భిన్నమైన రంగులు, సంస్కృతి, భిన్న రుచులతో ఉంటుంది. ఆయా ప్రాంతాలను సందర్శించి అనుభవపూర్వకంగా తెలుసుకోవడమే ఉత్తమమార్గం.

ప్రస్తుతం భారతదేశంలో టూరిజమ్ అనేది ఇక్కడి అద్భుతాలను తిలకించి ఆనందించేందుకు ప్రపంచాన్ని స్వాగతించే విధంగా ఉందని చెప్పొచ్చు. ■

విద్యార్థుల, మహిళల, రైతుల సాధికారతే లక్ష్యంగా నిర్ణయాలు

ఎస్.సి విద్యార్థుల ఉపకారవేతన మొత్తాన్ని పెంచడం దగ్గర నుంచి మరిన్ని ఉద్యోగాల కల్పన లక్ష్యంతో డిటిహెచ్ సేవల మార్గదర్శకాల సవరణ వరకూ కాబినెట్ సమావేశంలో అనేక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. మంత్రిమండలి తీసుకున్న పలు ముఖ్యమైన నిర్ణయాల వివరాలు చూద్దాం.

నిర్ణయం: పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు సంబంధించి కేంద్ర వాటాలో ఐదు రెట్ల పెరుగుదల నిర్ణయానికి కేంద్ర కేబినెట్ ఆమోదం.

ప్రయోజనాలు:

- ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది ఎస్.సి విద్యార్థులకు మేలు జరిగేలా రూ. 59,048 కోట్ల విలువైన ఉపకారవేతనాలకు ఆమోదం లభించింది.
- ఈ నిర్ణయంవల్ల డ్రాపవుట్ తగ్గుతుంది. ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించడం ద్వారా 1.36 కోట్ల మంది నిరుపేద విద్యార్థులను ఈ పథకంలో భాగం చేయడం జరుగుతుంది.
- కేంద్రం వాటా 60 శాతం (రూ. 35,534కోట్లు) నేరుగా లబ్ధిదారుల అకౌంట్ లోనే జమ అవుతుంది.

నిర్ణయం: సిబిఐసి కింద కృష్ణపట్నం, తుమకూరు పారిశ్రామిక కారిడార్ నోడ్లకు ఆమోదం.

ప్రయోజనాలు:

- ఈ ఆమోదం పొందిన ప్రతిపాదనల విలువ అంచనా రూ. 7,725 కోట్లు. ఉద్యోగ ఉపాధి కల్పనకు సంబంధించి 2.8 లక్షల మందికి పైగా లబ్ధి పొందుతారు.
- పరిశ్రమలకు నాణ్యమైన, నమ్మకమైన, సుస్థిరమైన, దృఢమైన మౌలిక సదుపాయాల కల్పన కారణంగా దేశంలోకి తయారీ రంగ పెట్టుబడులు వస్తాయి.
- అంతర్జాతీయంగా విలువ కలిగిన సరఫరా వ్యవస్థల విషయంలో భారతదేశం బలమైన దేశంగా నిలుస్తుంది. నగరాల్లో అభివృద్ధి చెందిన స్థలాల అందుబాటువల్ల వాటిని వెంటనే కేటాయించి పెట్టుబడులను ఆకట్టుకోవడంవల్ల ఇది సాధ్యం.

నిర్ణయం: భారతదేశంలో డిటిహెచ్ సేవలకు సంబంధించిన మార్గదర్శకాల సవరణకు ఆమోదం.

ప్రయోజనాలు:

- ఈ నిర్ణయంవల్ల డిటిహెచ్ సేవలకు ఇప్పుడు ఇస్తున్న లైసెన్స్ కాల పరిమితిని 10 ఏళ్ల నుంచి 20 ఏళ్లకు పెంచడం జరిగింది. తర్వాత లైసెన్స్ రెన్యూవల్ ను ఒకేసారి పది సంవత్సరాలకు చేసుకోవచ్చు. లైసెన్స్ ఫీజును 10 శాతం జిఆర్ నుంచి 8 శాతం ఎజిఆర్ కు సవరించడం జరిగింది.
- ప్రస్తుతమున్న డిటిహెచ్ మార్గదర్శకాల్లోని 49 శాతం ఎఫ్.డి.ఐ క్యాప్ ఎప్పటికప్పుడు సవరించే ఎఫ్.డి.ఐ ల డిపిఐఐటిల విధాన క్రమంలోనే వుంటుంది.

నిర్ణయం: మొలాసిస్సుల ఆధారిత డిస్టిలరీతోపాటు ధాన్యాల ఆధారిత డిస్టిలరీలలో ఎథనాల్ డిస్టిలేషన్ సామర్థ్యాన్ని పెంచడానికిగాను వడ్డీ రాయితీతో కూడిన ఆర్థిక సాయం పథక విస్తరణకు ఆమోదం.

ప్రయోజనాలు:

- వడ్డీ రాయితీ పథకాన్ని విస్తరించడంవల్ల ఎథనాల్ వాల్యూ ఛెయిన్ రంగంలో రూ. 40,120 కోట్ల వరకూ పెట్టుబడులు వస్తాయి. తద్వారా 'ఉర్జా ఖేతి' (ఇంధన వ్యవసాయం)కి ప్రోత్సాహం లభిస్తుంది. దాంతో రైతులకు ఆదాయాలు వస్తాయి. అన్నదాతలు ఇంధన వ్యవసాయ రైతులుగా అవతరించి 'ఆత్మనిర్భర్ భారత్' సాధనకు దోహదం చేస్తారు.
- 2013-14 చెరకు పంట సంవత్సరంలో ఎథనాల్ సేకరణ ధర లీటరుకు రూ. 39 వుంటే ఇది 2020-21 చెరకు పంట సంవత్సరానికిగాను రూ. 58 అయింది.

నిర్ణయం: పారాదీప్ నౌకాశ్రయం వద్ద కేప్ పరిమాణంలోని నౌకలను నిర్వహించడానికిగాను బిఒటి ఆధారితంగా అభివృద్ధి చేసే వెస్ట్రన్ డాక్‌తో సహా అంతర్ నౌకాశ్రయ సదుపాయాలను బలోపేతం చేసే నిర్ణయానికి ఆమోదం.

ప్రయోజనాలు:

- ఈ ప్రాజెక్టు కారణంగా (1) నౌకాశ్రయం దగ్గర రవాణా సులువుగా వుంటుంది (2) సముద్రంద్వారా బొగ్గు రవాణాకు తక్కువ వ్యయం (3) నౌకాశ్రయం చుట్టు పక్కల ప్రాంతాల్లో పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ■

కాశ్మీర్ రక్షణ యోధుడు

జమ్ము & కశ్మీర్ లోని బుద్గామ్ వద్ద జరిగిన నిర్ణయాత్మక పోరులో అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించిన యోధుడు పరమ వీర చక్ర మేజర్ సోమనాథ్ శర్మ. పాకిస్థాన్‌తో పోరులో ఆయన చూపిన తెగువ అసాధారణం. ధైర్యసాహసాలకు ప్రత్యేక నిర్వచనం చెప్పేలా ఆయన చూపిన తెగువ కారణంగా పాకిస్థాన్ చేతుల్లోంచి కశ్మీర్ ను రక్షించుకోగలిగాం. ఆయన జయంతి సందర్భంగా ఘనమైన నివాళి ఘటిస్తూ ఈ వ్యాసం.

జననం: జనవరి 31, 1923
మరణం : నవంబర్ 3, 1947

మేజర్ సోమనాథ్ శర్మ స్మృతి ఫలకం:
ఆయన నాయకత్వ పటిమ, ధైర్యసాహసాల కారణంగా ఆయన బృందంలోని మిగతా సైనికులు స్ఫూర్తి పొందారు. అత్యధిక సంఖ్యలోవున్న శత్రుమూకలతో వీరోచిత పోరాటం చేశారు. భారతదేశ సైనిక చరిత్రలో ఆయన ధైర్యసాహసాలు ప్రత్యేకమైనవి.

శత్రువులు మాకు కేవలం 50 గజాల దూరంలో వున్నారు. వారి సంఖ్య చాలా ఎక్కువగా వుంది. భీకరమైన కాల్పులు జరుగుతున్నాయి. ఒక అంగుళం కూడా మేం వెనుతిరిగే ప్రసక్తి లేదు. చివరి బుల్లెట్ పేల్చేదాకా, చివరి ప్రాణం పోయేదాకా మా పోరాటం కొనసాగుతుంది...ఇదీ మేజర్ సోమనాథ్ శర్మ చివరి సందేశం. భారతీయ సైనిక దళాల ధైర్యసాహసాలకు ఈ సందేశం నిదర్శనం. తాను కాపలాగా వున్న ప్రాంతం వద్ద 1947లో ఆయన అమరులయ్యారు. ఆయన సారథ్యంలోని 4వ కుమావన్ రెజిమెంట్ చూపిన ధైర్యసాహసాల కారణంగా శత్రువులు ముందుకు రాలేకపోయారు. దాదాపు 6 గంటలపాటు వారిని అడ్డుకోవడంతో ఈ లోపు సహాయక భారత దళాలు ఆ ప్రదేశాన్ని చేరుకోగలిగాయి.

దాంతో శత్రువుల పన్నాగాలను నిర్వీర్యం చేయడం జరిగింది. అది చరిత్రనే మార్చే పోరాటంగా గుర్తింపు పొందింది. ఈ పోరాటంలో భారత్ పై దాడి చేసిన పాకిస్థాన్ గిరిజన దళాల సైనికులు 200 మందిని, వారి సారథిని మట్టుపెట్టడం జరిగింది. మేజర్ శర్మ చూపిన సాహసం కారణంగానే శ్రీనగర్, కాశ్మీర్ లోయ శత్రువుల వశం కాలేదు. ఆయన చూపిన ధైర్యసాహసాల కారణంగా మరణానంతరం ఆయనకు పరమ వీర చక్ర ప్రకటించారు. యుద్ధరంగంలో ఆయన పరాక్రమం వీరత్వానికి ప్రతీకగా నిలిచింది.

సోమనాథ్ శర్మ హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని కంగ్రా జిల్లా దాద్ ఊరులో 1923, జనవరి 31న జన్మించారు. ఆయన తండ్రి అమర్ నాథ్ శర్మ కూడా భారతీయ సైన్యంలో పని చేశారు. భారతీయ సైన్యంలో ఆయన తండ్రి మేజర్ జనరల్‌గా పని చేశారు. 1942, ఫిబ్రవరి 22న 19వ హైదరాబాద్ రెజిమెంటులోని (తర్వాత దీని పేరును కుమాన్ రెజిమెంట్, 4వ బెటాలియన్‌గా మార్చారు) 8వ బెటాలియన్ లో ఆయన చేరారు.

1947, అక్టోబర్ 22న పాకిస్థాన్ వైపు నుంచి దాడి ప్రారంభం అయింది. ఆ సమయంలో మేజర్ శర్మ కుడి చేతికి గాయముంది. హాకీ ఆడుతుండగా ఆయన చేతికి గాయం కావడంవల్ల ప్లాస్టర్ వేసుకున్నారు. విశ్రాంతి తీసుకోమని అందరూ చెప్పినప్పటికీ ఆయన వినకుండా విధి నిర్వహణలోకి వెళ్లారు. చొరబాటుదారుల నుంచి కశ్మీరు లోయను కాపాడే బాధ్యతను పై అధికారులు ఆయనకు అప్పగించారు.

నవంబర్ 3, 1947న శ్రీనగర్ ఎయిర్ ఫీల్డ్ కు కొన్ని కిలో మీటర్ల దూరంలోని బుద్గామ్ పట్టణం వరకూ శత్రువులు వచ్చారు. ఈ విషయం తెలియగానే తన దళంతో కలిసి మేజర్ శర్మ అక్కడకు వెళ్లారు. దాడికి సిద్ధమయ్యారు. ఆయన దళంలో 50 మంది వున్నారు. అదే సమయంలో శత్రువులకు చెందిన 500 మంది గిరిజన దళ చొరబాటుదార్లు దాడి చేశారు. శక్తివంతమైన మోర్టార్ల సాయంతో వారు ముందుకు రాగలిగారు. మేజర్ శర్మ దళంలోని 50 మందిపై దాడి చేశారు. మూడు వైపుల నుంచి వచ్చిన శత్రువులు, మోర్టార్ల దాడితో 4వ కుమావన్ రెజిమెంట్ తీవ్రంగా దెబ్బతింది. పరిస్థితి చూసిన మేజర్ శర్మ తమకు అదనపు బలగాలు పంపాలని సందేశం పంపారు.

అయితే అదే సమయంలో ఆ ప్రాంతంలోనే వుండాలనే విషయం కూడా మేజర్ శర్మకు బాగా తెలుసు. కాశ్మీర్ లోయకు, మిగతా భారతదేశానికి మధ్యన గల శ్రీనగర్ ఎయిర్ ఫీల్డ్ దేశానికి ఎంతో ముఖ్యమైంది. దాంతో మేజర్ ధైర్యసాహసాలతో పోరాటం కొనసాగించారు. తను స్వయంగా మ్యాగజైన్లను నింపుతూ సభ్యులకు తుపాకులను అందించారు. తన చేతికి గాయమున్నప్పటికీ దాని కారణంగా ఎక్కడా లోపం జరగకుండా చూశారు. అదనపు బలగాలు బుడగామ్ చేరుకునేసరికి మేజర్ సోమనాథ శర్మతోపాటు ఒక జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్, 20 మంది సైనికులు అమరులయ్యారు. ఆయన త్యాగం వృధా పోలేదు. ■

ప్రజల మనసు గెలుచుకునేలా సంస్కరణలు, నూతన కార్యక్రమాలు

న్యాయ పరమైన సహాయాన్ని అందించడం దగ్గర నుంచి వ్యవసాయ సంస్కరణల వరకూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, పథకాలు దేశవ్యాప్తంగా ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఈ చర్యలవల్ల ప్రజల జీవితాల్లో మార్పులు తేవడమే కాకుండా వారిని సాధికారులను చేస్తున్నాయి.

గృహ హింస బాధితులకు న్యాయం చేస్తున్న టెలీ లా

టెలీ లా సేవనేది ప్రజలకు న్యాయమందించడంలో ప్రజాదరణ పొందుతున్న ముఖ్యమైన వేదికగా నిలుస్తోంది. ఈ సేవను 2017లో ప్రారంభించడం జరిగింది. దేశవ్యాప్తంగా 260 జిల్లాల్లో 29, 860 కమ్యూనిటీ కేంద్రాల్లో టెలీ లా సేవలను అందిస్తున్నారు. టెలిఫోన్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మారుమూల ప్రాంతాలకు సైతం టెలీ లా సేవలందిస్తున్నాం. ఇంతవరకూ దీనిద్వారా 2.75 లక్షల మందికి న్యాయ సహాయం లభించింది. టెటీ లా పథకం ద్వారా సేవలందుకున్నవారిలో సయీదా రిజ్వి ఒకరు. జమ్ము, కశ్మీర్ లోని బుడగాం జిల్లాలోని గుండిపూరా గ్రామానికి చెందిన సయీదా తన అత్తమామల చేతుల్లో కష్టాలు పడుతుండేది. కారణం ఆమె పిల్లల్ని కనలేకపోవడం. ఒకసారి ఆమెను ఆమె అత్తామామలు రెండు రోజుల వరకూ ఇంట్లోనే బంధించి వుంచారు. అయితే ఎలాగోలా వారి నుంచి తప్పించుకొని పుట్టింటిని చేరుకున్న సయీదాకు టెలీ లా గురించి తెలిసింది. ఆశా వర్కర్ ద్వారా ఈ సేవ గురించి తెలుసుకున్నారు. ఆమె వెంటనే టెలీ లా ద్వారా ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు చేరిన నెలలోపే ఆమె సమస్యకు పరిష్కారం లభించింది. సయిదా భర్త తన తప్పును ఒప్పుకున్నారు. భార్యకు జరిగిన అన్యాయాన్ని సరి చేశాడు. ఆమెకు ప్రత్యేకంగా స్వంత ఇంటిని సమకూర్చాడు. టెలీ లా ద్వారా సహాయం పొందిన సయీదా తన హక్కులను కాపాడుకోగలిగింది.

నూతన వ్యవసాయ చట్టంతో ప్రయోజనం పొందుతున్న రైతులు

బిహార్ రాష్ట్రం సమస్తిపూర్ జిల్లాకు చెందిన రైతు గాథ సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. వాస్తవానికి చెప్పాలంటే ఆ రైతు పండించిన కాలీఫ్లవర్ పంటకు సరైన ధర లభించలేదు. డిజిటల్ వేదిక ద్వారా ఆయన సమస్య ఉమ్మడి సేవా కేంద్రానికి చేరింది. అది తెలిసి ఢిల్లీకి చెందిన వ్యాపారవేత్త ఆ రైతుకు లభిస్తున్న ధరకంటే పది రెట్లు ఎక్కువ ధర చెల్లించి పంటను కొనుగోలు చేశాడు. రైతులు తమ పంటలను అమ్ముకోవడానికి ఉపయోగపడేలా కేంద్రప్రభుత్వం ఈ డిజిటల్ వేదికను రూపొందించింది. కేజీ కాలీఫ్లవర్ ను రూపాయికి అమ్ముకుంటున్న రైతు, ఈ వేదిక ద్వారా కేజీ పది రూపాయలకు అమ్ముకున్నాడు. రైతుకు వ్యాపారికి మధ్యన ఒప్పందం కుదిరిన తర్వాత ఆ వ్యాపారి తాను చెల్లించాల్సిన సొమ్మును రైతు ఖాతాలో జమ చేశాడు. నూతన వ్యవసాయ చట్టాల కారణంగానే ఇది సాధ్యమైంది. ఈ చట్టాల కారణంగా రైతులు తమ పంటలను దేశంలో ఎక్కడైనా అమ్ముకోవచ్చు. ■

స్థానిక ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్

గడిచిన ఏడాది నుంచి మనం అనేక గుణపాఠాలు నేర్చుకోవచ్చు. ముఖ్యంగా కొవిడ్ -19 సంక్షోభం నుంచి. మనం స్వయం సమృద్ధి సాధించడానికి ఈ సంక్షోభం కారణమైంది. అంతే కాదు దేశవ్యాప్తంగా స్వావలంబన భారతదేశ ఉద్యమానికి ఇది దోహదం చేసింది. సిక్కు గురువుల నుంచి స్ఫూర్తిని పొందడం ద్వారా ఇతరుల పట్ల దయ, సేవాభావం కలిగి వుండాలనే నూతన సంవత్సర తీర్మానాలు చేసుకున్నాం. ప్రధాని 'మన్ కీ బాత్' (మనసులో మాట) కొన్ని ప్రధాన అంశాలు.

సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకున్నాం: కరోనా కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక అవరోధాలు ఎదుర్కొన్నాం. ముఖ్యంగా సరఫరా వ్యవస్థలు దెబ్బతిన్నాయి. అయితే ఈ సంక్షోభాన్నించి మనం గుణపాఠం నేర్చుకున్నాం. మన శక్తియుక్తుల కారణంగా నూతన సామర్థ్యాలు పొందగలిగాం. ఈ సామర్థ్యమే ఆత్మనిర్భర్ లేదా స్వావలంబన.

భారత్‌లో తయారైన బొమ్మలు: ఢిల్లీలోని జండేవాలన్ మార్కెట్ అనేది సైకిళ్లకు, బొమ్మలకు ప్రసిద్ధి. గతంలో అక్కడ లభించే ఖరీదైన ఆట బొమ్మలు విదేశాల నుంచి వచ్చినవే. తక్కువ ధరకు లభించేవి ఇతర ప్రాంతాల నుంచి వస్తుంటాయి. ఇప్పుడు అక్కడ ఆటబొమ్మలను అమ్ముతున్న వ్యాపారులు నాణ్యమైన బొమ్మలను అమ్ముతూ ఇవి భారతదేశంలో తయారైనవి అని చెబుతున్నారు. ప్రజలు కూడా దేశంలో తయారైనవే కావాలని కోరుతున్నారు.

స్వదేశీ: జీరో ఎఫెక్ట్ జీరో డిఫెక్ట్ విలువలతో పని చేయడానికి ఇది మంచి అవకాశం. భారతదేశంలో తయారయ్యే ఉత్పత్తులు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో తయారు చేసుకోవడానికి ఇదే సరైన సమయం. ప్రపంచంలో ఉత్తమమైన వాటిని భారతదేశంలో తయారు చేయాలి. ఆ పని చేయగలమని నిరూపించాలి. ఇందుకోసం వ్యాపారులు ముందుకు రావాలి. స్టార్టప్ కంపెనీలు ముందడుగు వేయాలి.

సిక్కు గురువులు: సిక్కు గురువులైన శ్రీ గురు తేజ్ బహదూర్ జీ, శ్రీ గోవింద్ సింగ్ జీ, మాతా గురుజీ ఇంకా ఇతర సాహిబ్ జాదాలకు మనం ఎల్లవేళలా ఋణపడి వున్నాం. వారు ఏనాడూ తమ ఆదర్శాల విషయంలో రాజీపడలేదు. దయాపూరితమైన సమాజాన్ని నిర్మించడానికిగాను వారు నిరంతరం కృషి చేశారు.

చిరుత పులుల సంఖ్యలో పెరుగుదల: మన దేశంలో చిరుతల సంఖ్య పెరుగుతోంది. 2014-2018 మధ్యన దేశంలో చిరుత పులుల సంఖ్య 60 శాతం పెరిగింది. 2014లో దేశంలో గల చిరుత పులుల సంఖ్య 7,900. 2019 నాటికి ఈ సంఖ్య 12,852కు చేరుకుంది. సింహాల జనాభా కూడా పెరుగుతోంది. పులుల సంఖ్య కూడా పెరిగింది.

గోమాత సంరక్షణ: చిరిగిపోయిన దుప్పట్లు, పాత దుప్పట్లను ఉపయోగించి కవర్లను తయారు చేసి, వాటిని ఉపయోగించి గోమాతలను చలి నుంచి కాపాడడం జరుగుతోంది. ఈ కవర్లను ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, కౌశంబి జిల్లాలోని జైలు ఖైదీలు తయారు చేస్తున్నారు. వారు ప్రతి రోజూ అనేక కవర్లను కుడుతున్నారు. ఇతరులు సేవ చేయాలనే భావంతో చేపట్టిన ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిద్దాం.

యువత శక్తి: 'ఏదైనా చేయగలమని', 'తప్పకుండా చేయగలమనే' స్ఫూర్తి యువతలో వుంటుంది. ఎలాంటి సవాలునైనా ఎదుర్కోవడానికి వారు సిద్ధం. వారు తలుచుకుంటే ఏదైనా సాధ్యమే. తమిళనాడుకు చెందిన ఉపాధ్యాయురాలు హేమలత ఎన్.కె అక్కడి విద్దుపురం పాఠశాలలో తమిళం బోధిస్తున్నారు. ఇది ప్రపంచంలోనే పురాతన భాష. కొవిడ్ 19 మహమ్మారి కూడా ఆమె బోధనా కార్యక్రమాన్ని అడ్డుకోలేకపోయింది. భాషకు సంబంధించిన 53 అధ్యాయాలను రికార్డు చేసి యానిమేషన్ వీడియోలను తయారు చేసి వాటిని పెన్ డ్రైవ్ లో పెట్టి తన విద్యార్థులకు పంపిణీ చేశారు.

అంతర్జాతీయంగా కుంకుమపువ్వు: 2019 మే నెలలో కశ్మీర్ కుంకుమపువ్వుకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. భౌగోళిక గుర్తింపు ట్యాగ్ ను పొందింది. సుగంధద్రవ్యమైన కాశ్మీర్ కుంకుమ పువ్వులో ఆయుర్వేద వైద్యానికి పనికి వచ్చే లక్షణాలున్నాయి. దీని నుంచి వచ్చే వాసన ఘాటుగా వుంటుంది. బాగా నలుపు రంగులో వుండడమే కాకుండా దీని దారాలు చాలా పొడువుగా, మందంగా వుండడంవల్ల వైద్య చికిత్సలో దీని విలువ పెరిగింది. ఇప్పుడు దీని ఎగుమతులు పెరగబోతున్నాయి. తద్వారా మన 'ఆత్మనిర్భర్ భారత్' కృషి మరింతగా బలోపేతమవుతుంది.

పర్యావరణ సంరక్షణ యోధులు: గురుగ్రామ్ కు చెందిన ప్రదీప్ సంగ్వాన్ హీలింగ్ హిమాలయాస్ అనే ఉద్యమాన్ని 2016 నుంచి నిర్వహిస్తున్నారు. అతను తన దగ్గర వున్న స్వచ్ఛంద సేవకులను తీసుకొని హిమాలయాల్లోని ప్రాంతాలను సందర్శించి అక్కడ పర్యాటకులు పాడేసిన చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నారు. అలాగే కర్నాటకకు చెందిన అనుదీప్, మినూషా దంపతులు అక్కడి సోమేశ్వర బీచులో సేవలందిస్తున్నారు. సందర్శకులు వదిలేసిన చెత్తను తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రంగా వుంచుతున్నారు. వారిద్దరూ కలిసి 800 కేజీల చెత్తను తొలగించారు. ■

'మన్ కీ బాత్' కోసం ఈ క్యు ఆర్ కోడ్ ను స్కాన్ చేయండి

నరేంద్ర మోదీ: పరితి భారతీయుని మదిలో స్థిరంగా వుండిపోయే రోజు డిసెంబర్ 30, 1943. ఆ రోజున నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోర్టు బ్లెయిర్ లో మన మూడురంగుల జెండాను ఎగుర వేశారు. ఈ ప్రత్యేకమైన రోజును స్మరించుకుంటూ 75వ వార్షికోత్సవాన్ని నిర్వహించాం. ఆ సందర్భంగా నేను స్వయంగా అక్కడకు వెళ్లి భారత జాతీయ జెండాను ఎగరేశాను. ఈ సందర్భంగా కొన్ని జ్ఞాపకానలు పంచుకుంటున్నాను.

రాజ్ నాథ్ సింగ్: 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం కింద భారతదేశం తన సామర్థ్యాలను పెంపొందించుకుంటోంది. పలు రకాల రక్షణ వేదికలను, క్షిపణులను తయారు చేసుకోవడం జరిగింది. ఆకాశ్ క్షిపణి వ్యవస్థను ఎగుమతి చేసే నిర్ణయానికి ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం ఆమోదం తెలిపింది. అంతేకాదు త్వరితగతిన ఆమోదాలకోసం ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

అమిత్ షా: రూ. 7725 కోట్ల విలువైన పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు. ఈ నిర్ణయంతో 2.8 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు దేశంలో చేపట్టిన 'ఆత్మనిర్భర్ భారత్' ఉద్యమాన్ని బలోపేతం చేస్తాయి. అంతేకాదు దేశవ్యాప్తంగా పెట్టుబడులు పెరుగుతాయి.

నితిన్ గడ్కరీ: కరోనా మహమ్మారి సంక్షోభం 2020లో మనకు అనేక సవాళ్లను విసిరింది. మన జీవితాలను మార్చేసింది. అయితే ఈ సంక్షోభ సమయంలో ఆత్మనిర్భర్ భారత్ చేపట్టి కృషి చేస్తున్నాం. తద్వారా 'వోకల్ ఫర్ లోకల్', ఔత్సాహిక పారిశ్రామికులను ప్రోత్సహించే పనిని చేస్తున్నాం. మన దేశం ఎంతో దృఢమైనదని నిరూపించాం. అందరమూ ఐకమత్యంగా నిలిచి ఎలాంటి సవాలునైనా ఎదుర్కోగలమని నిరూపించాం.

స్మృతి జెడ్ ఇరానీ: అమెరికా నుంచి పని చేసే మార్నింగ్ కన్సల్ట్ అనే డాటా సంస్థ చేసిన సర్వే ప్రకారం ప్రపంచ నేతల సరసన ప్రధాని నరేంద్ర మోదీకి అత్యధిక ఆమోదం, ఆదరణ లభిస్తోంది. ఇది భారతదేశం గర్వించదగ్గ విషయం. గౌరవనీయులైన ప్రధాని నాయకత్వానికి, దార్శనికతకు పెరుగుతున్న ఆదరణకు, ఆయనపై ప్రజలు వుంచిన నమ్మకానికి ఇది నిదర్శనంగా నిలుస్తోంది.

డాక్టర్ హర్ష్ వర్ధన్: ఎన్నికల సమయంలో సిబ్బందికి ఏ విధంగా అయతే శిక్షణ ఇస్తామో, అదే విధంగా హెల్త్ వర్కర్లకి కూడా శిక్షణ ఇచ్చాము.

PM urges India Inc to ensure global best is locally created

Local manufacturers should adopt best practices in global manufacturing, said Modi

Anuja
anuja@livemint.com
NEW DELHI

Prime Minister Narendra Modi on Sunday said it was important to make world-class products to ensure that domestic manufacturing achieves the desired results. In his monthly radio address *Mann ki Baat*, the PM said the masses have supported the "vocal for local" initiative, and that demand for India-made products was increasing.

He urged manufacturers and industry leaders to adopt the best practices in global manufacturing to ensure quality. He said Indians must take a New Year resolution for the betterment of the country and encourage the use of more local products in their day-to-day lives.

Geographical indication tag will boost Kashmiri saffron export, said PM in his *Mann ki Baat* address. PTI

PM Modi to flag off Metro's first driverless train today

Soumya Pillai
soumya.pillai@htlive.com

NEW DELHI: Prime Minister Narendra Modi on Monday will inaugurate India's first-ever driverless train operations on Delhi Metro's Magenta Line — which connects Janakpuri West and Botanical Garden — along with launching the fully operational National Common Mobility Card (NCMC) services on the Airport Express Line.

In a statement issued on Sunday, the Delhi Metro Rail Corporation (DMRC) said that the inauguration will be held via video conferencing at 11am on Monday.

"These innovations are going to herald a new era of travelling, comfort and enhanced mobility for Delhi-NCR residents. With the commencement of driverless trains on the Delhi Metro's Magenta Line, DMRC will enter the elite league of 7% of world's Metro networks, which can operate without drivers," the DMRC statement read.

DMRC also announced that after the 37-km Magenta Line, they are also preparing to introduce the driverless technology on the 57-km Pink Line (Shiv Vihar-Majlis Park) by mid-2021. "The driverless trains will be fully automated, which will require minimum human intervention and will eliminate human errors," the Metro said.

Officials explained that the driverless train technology has set standards for automation called grades of automation (GoA). In GoA 1, trains are run by one driver and, in GoA 2 and GoA 3, the role of the driver is reduced to operating doors and for taking over in case of emergencies — the starting and halting of trains is automated. Finally, in the GoA 4, trains are set on a completely unattended operations mode. Beginning tomorrow, at the Magenta line between Janakpuri West and Botanical Garden, GoA 3 will be adopted for the services.

Apart from this, the Metro on Monday will also begin use of National Common Mobility Card, on Airport Express Line. This will allow passengers carrying a RuPay -debit card issued in last 18 months by 23 banks to swipe these for Metro travel.

Brexit: India could gain as of now

The longest political divorce in recent history is near completion, with the United Kingdom (UK) and European Union (EU) agreeing to a minimalist Brexit treaty. The treaty still needs acceptance by a slew of governments across Europe. But since the alternative is divorce without mitigation at year-end, green signals are inevitable.

Indian industrial firms will be relieved that the Brexit agreement will allow them to continue to treat the UK as their investment gateway to Europe. London's plans for becoming the financial gateway for the large capital flows coming into India are less certain. New Delhi was never enthusiastic about Brexit, seeing it as a weakening of western unity and a geopolitical gain for a rising China. More recently, however, it has seen opportunity in Britain's desire to orient itself away from Europe and take a hard stand against China. The real test for India will be whether it can leverage the UK's desire for some quick trade agreement successes and put together a 21st century economic partnership deal that stresses services, aligns data standards, and incorporates immigration. Brexit has given India an opportunity to show that it is not protectionist as much as forward-looking when it comes to trade, technology and investment. The question is whether the Modi government has a strategic enough sense of trade policy to grasp this chance.

In 2020's final 'Mann ki Baat', PM tells industry to create 'world class products'

Appeals to citizens to take New Year resolution that they will use only 'Make in India' products

OUR BUREAU
New Delhi, December 27

Building on his much talked about philosophy of 'Aatmanirbharata' or 'self-reliance', the Prime Minister Narendra Modi on Sunday exhorted Indian industry leaders and entrepreneurs to ensure that the global best products are manufactured in India even while scaling up the quality quotient of the products being made here to a level of "world class".

Addressing the nation through his monthly radio programme 'Mann ki Baat', the last edition for year 2020, Modi also appealed to the people to make a list of goods of daily use and analyse which imported articles have "unconsciously become part of our lives and made us their captive. Let us find out their Indian alternatives and resolve to use products produced in India by the hard work and sweat of Indians".

This should be everyone's New Year resolution for the sake of the country, Modi said.

He also said that time is ripe for manufacturers and MSMEs to achieve 'zero defect zero effect'.

'Vocal for local'

"I call upon manufacturers and industry leaders that when people have taken determined step forward and when the mantra of 'vocal for local' is resonating in every house, it is time to ensure that our products are world class," he said.

PM asked industries to achieve 'zero defect zero effect' PTI

For this, both MSMEs and start-ups must come forward and make a commitment that there will be no compromise on quality. Modi pointed out there has been a big shift in Indians' approach to 'Aatmanirbharata' and highlighted how sellers in Delhi's Jhandewalan market—famous for toys—are now selling India made toys with great pride. This big change in one year is noticeable, he added.

Modi said there can be nothing better than the country reaching greater heights in 2021.

He highlighted that the nation developed 'Aatmanirbharata' during coronavirus crisis.

The PM said supply chains got disrupted due to the pandemic all across the world, "but we learnt new lessons from each crisis."

The Prime Minister also used his address to share the good news of 60 per cent increase in population of leopards in the country between 2014 and 2018.

PM recalls sacrifices of Sikh Gurus

Pitches for 'made in India' goods | Listen to our 'Mann ki Baat' too, say farmers

TRIBUNE NEWS SERVICE

NEW DELHI, DECEMBER 27

Amid the farmers' protest, Prime Minister Narendra Modi today paid tributes to the Sikh Gurus, including the sons of Guru Gobind Singh, saying their sacrifices helped keep the country's culture safe.

On his 'Mann ki Baat' radio programme, the PM said, "We pay tributes to the brave Chaar Sahibzade, we remember Mata Gujri, we recall the greatness of Sri Guru Teg Bahadur ji, Sri Guru Gobind Singh ji. We remain indebted to them for their sacrifices and spirit of compassion."

He paid tributes to Sahibzade Zorawar Singh and Fateh Singh and Mata Gujri for unmatched courage and determination.

The PM said he was blessed with the opportunity to visit Gurdwara Rakab Ganj Sahib to pay obeisance to Guru Teg Bahadur on his martyrdom day.

There has been no breakthrough after five rounds of talks between the Centre and the protesting farm unions, which have rejected a government proposal to amend the laws and provide a written assurance on the MSP issue.

Security remained tight at the Delhi borders with hundreds of personnel deployed at Singhu, Ghazipur and Tikri where the farmers, mostly from Punjab, Haryana and parts of Uttar Pradesh, have been camping since the last week of November. Protesters clanged plates and other utensils at the sit-in sites during PM Modi's 'Mann ki baat' monthly radio address following a call by agitating unions.

Farmers clang utensils to protest PM Modi's 'Mann ki Baat' programme, at Singhu border on Sunday. PTI

UP TO OBSERVE DEC 27 AS SAHIBZADA DIWAS

New Delhi: Uttar Pradesh Chief Minister Yogi Adityanath on Sunday said the martyrdom of Guru Gobind Singh's sons would be included in the school curriculum in the state. He said December 27 would be observed as Sahibzada Diwas from next year. Speaking at an event to mark the martyrdom day of the Sahibzade and Mata Gujri, he said, "Every child must be taught about their sacrifice. The schools will organise activities, including debates on the martyrdom of the Sahibzade." TNS

CAPT'S APPEAL IGNORED, 176 MORE TOWERS ATTACKED

CONTINUED ON PAGE 9

Street vendor scheme a hit, govt plans next phase: digital payments

AVISHEK G DASTIDAR
NEW DELHI, DECEMBER 27

STARTING NEW Year, over a million street vendors across India will accept and make payments digitally, having come on board for the '*Main Bhi Digital* (me too digital)' drive designed by the Centre for them.

The drive has been prompted by the success of the Prime Minister Street Vendor's Atma-Nirbhar Nidhi (PMSVANidhi) scheme, launched in the wake of the Covid-19 lockdown, to provide vendors microcredit. As part of the new drive, between

EXPLAINED

Applicants cross 50% mark

THE *MAIN Bhi Digital* drive has been prompted by the success of the loan scheme for vendors, with the number of applicants, 30 lakh, already crossing the half-way mark of the total number of street vendors. More than 16.65 lakh applications have been sanctioned by partner banks.

RNI No. :
DELTEL/2020/78829
January: 16-31, 2021

న్యూ ఇండియా
సమాచార్
పక్షపత్రిక

RNI Registered No. DELTEL/2020/78829, Delhi Postal License No DL (S)-1/3546/2020-22, WPP NO U (S)-94/2020-22, posting at BPC, Meghdoot Bhawan, New Delhi-110001 On 13-17 advance Fortnightly, (Publishing Date January 8, 2021, Pages-40)

పంజాబ్ సింహం

"భారతమాత ముద్దు బిడ్డ పంజాబ్ కేసరి లాలా లజపత్ రాయ్ జయంతి సందర్భంగా ఆయనకు నా సెల్యూట్. దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఘనమైన చరిత్ర ఆయనది. అది దేశ ప్రజలకు నిత్యం స్ఫూర్తిని అందిస్తూనే వుంటుంది."

ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్

Telugu Issue 14

Editor: Kuldeep Singh Dhatwalia, Principal Director General, PIB, New Delhi	Published & Printed by: Satyendra Prakash, Director General, BOC on behalf of Bureau of Outreach and Communication	Published from Bureau of Outreach and Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi - 110003	Printed at Infinity Advertising services Pvt. Ltd. FBD-One Corporate Park, 10th Floor, New Delhi-Faridabad border, NH-1, Faridabad-121003 (Haryana)